నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం | బాపట్ల

ఆదివారం 29 డిసెంబరు 2024











## 'సూర్య' న్యూఇయర్ క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్

ఒంగోలు, మేజర్‌న్యూస్: 'నేటి దినపత్రిక సూర్య' ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించి న్యూఇయర్ క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా శనివారం ఆవిష్కరించారు. ముందుగా జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా బ్రాంచ్ మేనేజర్ గొట్టిపాటి నాగేశ్వరరావు మర్యాదపూర్వంగా కలిసి కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తూ తెలుగు రాష్ట్రాల్లో ప్రజల మన్ననలు అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఇదే ఒరవడితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సూర్యప్రతినిధులు కె.సురేష్, వి.కోటి పాల్గొన్నారు.

# భూ బాధితుల్లో ఆనందం నింపుతాం

### అర్హులకు న్యాయం, అక్రమార్కులపై చర్యలు
### భూ సమస్యలకు శాశ్వత పరిష్కారానికి చర్యలు
### నందనవనం రెవెన్యూ సదస్సులో మంత్రి స్వామి, కలెక్టర్

జరుగుమల్లి, మేజర్‌న్యూస్ : అర్హులకు న్యాయం, అక్రమార్కులపై చర్యలు తీసుకునేలా భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి పునరుద్ఘాటించారు. శనివారం మండలంలోని నందనవనంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియాతో కలిసి ఆయన పాల్గొన్నారు. స్థానికుల నుంచి అర్జీలు, ఫిర్యాదులను వారు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 'మీకోసం' కార్యక్రమాలలో వస్తున్న




అర్జీలలో 70 శాతం వరకు రెవెన్యూకు సంబంధించినవే కావడంతో రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా ఈ సదస్సులను ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వచ్చే నెల 8 వరకు ఈ కార్యక్రమాలు ఉంటాయని, అవసరమైతే వీటిని పొడిగించే విషయాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తుందన్నారు. వారసత్వంగా వచ్చిన భూములు కలిగిన బలహీనులపై బలవంతుల దౌర్జన్యాలను ఎట్టిపరిస్థితులలోనూ సహించబోమన్నారు. పొలాలకు మిగతా 3లో

# పదిసార్లు ఛార్జీలు పెంచిన జగన్‌రెడ్డి

### అయిదేళ్ల పాలనలో రూ.32 వేల కోట్లు భారం ప్రజలపై మోపిన జగన్‌రెడ్డి ధర్నా హాస్యాస్పదం
### జగన్‌రెడ్డి పాలనంతా అవినీతి, కక్షసాధింపు ధోరణి: గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ధ్వజం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: జగన్‌రెడ్డి అవినీతి వల్లనే రాష్ట్ర ప్రజలపై అధిక విద్యుత్ భారాలు పడ్డాయని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. 22.5 మిలియన్ యూనిట్ల లోటుతో 2014లో చంద్రబాబు పాలన ప్రారంభమై 2019లో టీడీపీ ప్రభుత్వం, మిగులు విద్యుత్‌ను జగన్‌రెడ్డి చేతిలో పెట్టడం జరిగిందన్నారు. మిగులు విద్యుత్ పాలన ప్రారంభించి ఇతర రాష్ట్రాల కన్నా ఎక్కువ వనరులున్న రాష్ట్రంలో నేడు ప్రధాన కారణం ముమ్మాటికి జగన్‌రెడ్డి అవినీతి, కక్షసాధింపు విధానాలే కారణమని ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి మండిపడ్డారు. వైసీపీ అయిదేళ్ల పాలనలో 10 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై రూ.32 వేల కోట్లు భారం మోపిన జగన్‌రెడ్డి ధర్నాలు చేయటం హాస్యాస్పదంగా ఉందన్నారు. జగన్‌రెడ్డి పాలనలో మైలవరం సోలార్ ప్లాంట్లపై దాడిచేసి ధ్వంసం చేశారని చట్ట విరుద్ధంగా పీపీఏలను రద్దు చేయడం వల్ల 7 వేల మెగావాట్లు తక్కువ రేటుకు వచ్చే విద్యుత్ ఉత్పత్తి కోల్పోవడం జరిగిందన్నారు. అలా కాకుండా వారిని ప్రోత్సహించి ఉంటే వారి అనుభవంతో మరో 10 వేల మె.వా ప్లాంట్లను ఈపాటికే ఉత్పత్తిలోకి తెచ్చి ఉండేవారన్నారు. దీని వల్ల రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో యువతకు ఉద్యోగాలు రావడమే కాకుండా మిగులు విద్యుత్ రాష్ట్రంలో ఉండేది. ఇతర రాష్ట్రాలకు అమ్ముకొని లాభపడి ఉండేది. పోలవరం జలవిద్యుత్ కేంద్రం 2021కి పూర్తి చేయకపోవడం వల్ల రూ.4,737 కోట్ల నష్టం జెన్‌కో విద్యుత్ ప్లాంట్లలో విద్యుత్ ఉత్పత్తి తగ్గిపోవడానికి విజయసాయిరెడ్డి సరఫరా చేసిన నాసిరకం బొగ్గు కారణం ఉంది. నాణ్యమైన బొగ్గు తగినంత నిల్వ పెట్టుకోనందుకు విద్యుత్ ఉత్పత్తి తగ్గింది. విద్యుత్ సంస్థలపై 49 వేల కోట్లకు పైగా అప్పు చేసినా ఒక కొత్త విద్యుత్ ప్లాంటును నిర్మించలేదు. నిర్మాణం పూర్తి అయి విద్యుత్ ఉత్పత్తికి సిద్ధంగా మిగతా 3లో



సీఎం చంద్రబాబునాయుడుతో విష్ణుస్వరూప్



రామచంద్రయ్య, కదిరి బాబురావులను పరామర్శిస్తున్న మెగాస్టార్ చిరంజీవి

## కదిరి బాబురావు అల్లుడి అకాల మరణం



కనిగిరి, మేజర్‌న్యూస్: మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు పెద్ద అల్లుడు సి.విష్ణుస్వరూప్ శనివారం గుండెపోటుతో హైదరాబాదులో మరణించారు. విష్ణుస్వరూప్ మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సి.రామచంద్రయ్య కుమారుడు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు నివాసానికి చేరుకుని ప్రగాఢ సానుభూతి తెలిపారు.



### గత ఆరు నెలల్లో 367 మిస్సింగ్ కేసులు
### బాల బాలికలు, మహిళలను కుటుంబ సభ్యులకు అప్పగించిన జిల్లా పోలీసులు

# ఎస్పీ చొరవతో కిడ్నాప్ కేసులు సుఖాంతం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో మిస్సింగ్ కేసులపై జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ప్రత్యేక దృష్టి సారించారు. ఎస్పీ ప్రత్యేక చొరవ వలన జిల్లాలో గత ఆరు నెలల్లో 367 మంది తప్పిపోయిన, కిడ్నాప్ అయిన బాలికలు, మహిళలు, పురుషులను గుర్తించిన వారిలో 42 మందిని శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పిలిపించి వారికి, వారి తల్లిదండ్రులకు ఎస్పీ కౌన్సిలింగ్ నిర్వహించారు. జిల్లాలోని మిస్సింగ్ కేసులను ఛేదించేందుకు ఎస్పీ అన్ని పోలీస్‌స్టేషన్ల అధికారులతో తరచూ సమావేశాలు నిర్వహిస్తూ తగిన మార్గదర్శకాలు, సలహాలు ఇస్తున్నారు. మిస్సింగ్ కేసులను త్వరితగతిన ఛేదించుటకు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు

మిగతా 3లో

## నాటుసారా తయారు చేస్తే చర్యలు



నిజాంపట్నం, మేజర్ న్యూస్: మండలంలోని దిండి అదవల ప్రాంతానికి3 కిలోమీటర్ల దూరంలో గల మడ అడవులలో నాటుసారా తయారీకై దాసిఉంచిన 400 లీటర్ల బెల్లపు ఊటను గుర్తించిధ్వంసంచేసినట్లు నగరం ఎక్సైంజ్ స్టేషన్ సిఐ మార్టూరి శ్రీరామ్ ప్రసాద్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎక్సైజ్ మరియు ఎన్ఫోర్స్మెంట్ అధికారుల ఆదేశాల మేరకు దిండిపంచాయితీ అదవలగ్రామంలో నాటుసారా కాస్తున్నారని వచ్చిన సమాచారం మేరకు బాపట్ల, రేపల్లె, నగరం, ఎక్సైంజ్ సిబ్బందితో కలసి దాడులు నిర్వహించగా దొరికినట్లు ఆయన చెప్పారు. ఈ దాడులలో కానిస్టేబుల్ కె .శ్రీనివాసరెడ్డి, కె. మధుసూదనరావు, కె, వెంకటరమణ, స్టేషన్ డ్రైవర్ పాల్గొన్నారు.

## నందనవనం సచివాలయ కార్యాలయంలో కనిపించని సిబ్బంది



జరుగుమల్లి, మేజర్న్యూస్: మండల పరిధిలోని నందన మనం గ్రామంలో ఉన్న సచివాలయం కార్యాలయంలో సాయంత్రం మూడు గంటలకు కుర్చీలు ఖాళీగా దర్శనమిచ్చాయి. మెట్ల కింద ఫోన్లో మాట్లాడుతుండగా మీరు ఎవరని ప్రశ్నించగా నేను ఇంజనీరింగ్ అసిస్టెంట్గా నా పేరు దివ్య అంటూ సమాధానం ఇచ్చారు. అయితే లోపల వెళితే కుర్చీలు ఖాళీగా ఉన్నాయి మిగిలిన సిబ్బంది ఎక్కడ ఉన్నారని ఇంజనీరింగ్ అసిస్టెంట్ను ప్రశ్నించగా నాకు తెలియదని సమాధానం ఇచ్చారు. సచివాలయం కార్యాలయంపై ప్రజలకు నమ్మకం పోయినట్లేనా కార్యాలయంకు సిబ్బంది వచ్చి బయోమెట్రిక్ వేసి వెళ్ళిపోతున్నారా ఈ విషయంపై ఎంపీడీవోలను ఎంవి రమణమూర్తిని వివరణ కోరగా మధ్యాహ్నం రెండు గంటలకు తను ఈ సచివాలయంలో తనిఖీ చేయగా నలుగురు మాత్రమే ఉన్నారని నేను వెళ్ళిన తర్వాత మిగిలిన వాళ్లు వెళ్లారేమో నా దగ్గర మాత్రం పంచాయతీ కార్యదర్శులు మాత్రమే ఉన్నాడని ఆయన సమాధానం ఇచ్చారు. ఏది ఏమైనప్పటికీ సచివాలయంలో సిబ్బంది లేకపోవడం కుర్చీలు ఖాళీగా ఉండటం విడ్డూరంగా ఉంది.

## ద్విచక్రవాహనాలు ఢీకొని గాయాలు



అద్దంకి, మేజర్న్యూస్: నామ్ రహదారి పై శనివారం ఉదయం జరిగిన ప్రమాదంలో రెండు ద్విచక్ర వాహనాలు డికొన్నాయి. ఈ సంఘ టనలో ఇద్దరు వ్యక్తులకు గాయా లయ్యాయి. అందిన సమాచారం మేరకు పట్టణానికి చెందిన వ్యాపారి జీ సుబ్బారావు శింగరకొండలో స్వామి వారిని దర్శించుకుని ఇంటికి తిరుగు ప్రయాణ మయ్యాడు. ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న ఆయన కొద్దిదూరం ప్రయాణించిన తరువాత ఎదురుగా ప్రయా ణిస్తున్న మరో ద్విచక్ర వాహనం ఈయన్ను ఢీకొట్టింది.సుబ్బారావు మాత్రం పైకి లేవలేకపోవటంతో స్థానికులు సాయం చేసి ప్రత్యేక వాహనంలో అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## ఎంపీడీఓపై దాడికి నల్లబ్యాడ్జీలతో నిరసన



పామూరు, మేజర్న్యూస్: అన్నమయ్య జిల్లా గాలివీడు ఎంపీడీవో జవహర్ బాబుపై వైసిపి అగ్ర వర్గాల కులాల వారు దాడి చేయడం హేయమైన చర్య అని పామూరు మండల ఎంపీడీవో సురేష్ అన్నారు. ఎంపీడీవోను వైసిపి నేతలు దాడి చేసినందుకు నిరసనగా శనివారం మండల కార్యాలయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపి విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమ ంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి అవినీతి వల్లే విద్యుత్ భారం



రేపల్లే, మేజర్న్యూస్: జగన్ రెడ్డి అవినీతి వల్లే రాష్ట్ర ప్రజలపై లక్ష ఇరవై తొమ్మిది వేల కోట్లు భారం పడిందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్ సోదరులు అనగాని శివ ప్రసాద్ ఆరోపించారు. శనివారం అని ఇక్కడ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులు మాట్లాడుతూ విద్యుత్ చార్జీల పెంపు పాపం జగన్ దేనని నువ్వే చార్జీలు పెంచి నువ్వే ధర్నాలు చేయించడం ప్రజలను మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు. మిగులు విద్యుత్ తో పాలన ప్రారంభించి ఇతర రాష్ట్రాల కన్నా ఎక్కువ ఉన్న రాష్ట్రంలో నేడు ప్రధాన కారణం ముమ్మాటికి జగన్ రెడ్డి అవినీతి కక్ష సాధింపు విధానాలే అన్నారు. ఐదేళ్ల పాలనలో పది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై 32 వేల కోట్లు భారం మోపారని జగన్ రెడ్డి పాలనలో మైలవరం సోలార్ ప్లాంట్ పై దాడి చేసి ధ్వంసం చేశారని చట్ట విరుద్ధంగా పి పి ఏ లను రద్దు చేయడం వల్ల 7000 మెగావాట్లు తక్కువ రేటుకు వచ్చే విద్యుత్ ఉత్పత్తి కోల్పోవడం జరిగిందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు,జి.వి.నాగేశ్వరరావు,కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు,జి.పి.రామారావు,రాష్ట్ర టీడీపీ యస్సీ సెల్ కార్యదర్శి దున్నా సంగీతరావు, టి పిడబ్ల్యు నియోజకవర్గ కన్వీనర్ గురిందపల్లి రామారావు,దేవగిరి రవి,బొర్రా సూర్యరాజ్,యరగళ్ళ ధర్మతేజ,నల్లూరు అజయ్,వెనిగళ్ళ సుబ్రహ్మణ్యం, బద్దెల సాయిగోపి,నిజాంపట్నం ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యుల శిక్షణ



బాపట్ల, మేజర్న్యూస్: జిల్లాస్థాయి ఒకరోజు శిక్షణ కార్యక్రమముకు ఎంపిక చేసిన పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులకు, ఉపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. పురుషోత్తం మార్గ దర్శకములో సమగ్ర శిక్ష సి ఎం ఓ శ్రీనివాసులు రెడ్డి అధ్యక్షతన ఎస్ ఎం జి ప్రభుత్వ బాలికల పాఠశాలలో శనివారము నిర్వహించారు. పదిమంది జిల్లా రిసోర్స్ పర్సన్స్ , ఎస్ ఎం సి సభ్యులు యొక్క విధులు, బాధ్యతలు, పాఠశాల అభివృద్ధిలో ఎస్ఎంసి సభ్యులు ప్రజల భాగస్వామ్యం గురించి శిక్షణ ఇవ్వడం జరిగినది. శిక్షణ పొందిన సభ్యులు, మండల స్థాయిలో శిక్షణ ఇవ్వవలని సూచించారు. శిక్షణ పొందిన ఎస్ఎంసి సభ్యులు, ఉపాధ్యాయులకు అవగాహన, తగు సమాచారా నిమిత్తము పాఠశాల యాజమాన్య కమిటీ కరదీపికలు పంపిణీ చేశారు. రాష్ట్ర పరిశీలకులు హేమారావు, డిప్యూటీ డీఈవో శ్రీనివాసరావు పాల్గొని ప్రసంగించారు. షెడ్యూల్: మండల స్థాయి శిక్షణ ది.31-12-2024 నుండి02-01-2025 వరకు, పాఠశాల స్థానిక శిక్షణ : ది.03-01-2025నుండి06-01-2025 వరకు జరుగునని తెలిపారు.

## హరిహర గోశాలకు వరిగడ్డి వితరణ



అద్దంకి, మేజర్న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి వారి ఆధ్వర్యంలో వాసవి నగర్ లోని హరి హర గోశాలకు అద్దంకి ప్రభుత్వ హాస్పిటల్ చిన్న పిల్లల డాక్టర్ పొన్నం వెంకట కిరణ్ ఆర్థిక సౌజన్యంతో ఒక ట్రక్ వరిగడ్డి వితరణ చేయడమైనది.శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య అధ్యక్షత వహించారు.దాత డాక్టర్ వెంకట కిరణ్ మాట్లాడుతూ గోశాలలో గోవులతో పాటు వివిధ రకాల జంతువులు కూడా ఉన్నందున, ఈ ప్రాంత వాసులు, చిన్నారులు ఇక్కడ ఆహ్లాదంగా వీకెండ్ సాయంత్రం గడపటానికి బాగా ఉన్నదని పేర్కొన్నారు. గోగ్రాసం సమస్య ఉన్నదని గోశాల సుబ్బారావు తన దృష్టికి తేగా, తన వంతుగా ఒక ట్రక్ వరిగడ్డి (15000/-)రోటరీ ద్వారా అందిస్తున్నానని పేర్కొన్నారు. డాక్టర్ కూడా రోటరీలో చేరి భవిష్యత్ లో ఇంకా సేవా కార్యక్రమాలు చేయాలని అధ్యక్షులు వీరయ్య కోరారు. గోశాల సుబ్బారావు మాట్లాడుతూ రోటరీ గతంలో కూడా ఎంతో సహాయం చేశారని దాతలని ప్రోత్సహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి చుండూరి మురళీ సుధాకరరావు, డాక్టర్ పొన్నం వెంకట కిరణ్, చిన్ని మురళీ కృష్ణ, అళహరి హరిప్రసాద్, ఊటుకూరు రామకోటేశ్వరావు, తమ్మన శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమనంతరం డాక్టర్ వెంకటకిరణ్ ను రోటరీ సభ్యులు శాలువా, జ్ఞాపికతో సత్కరించారు.

# వృద్ధుల పట్ల ప్రేమ కలిగి వుండాలి: బీవీ సాగర్

మార్టూరు, మేజర్న్యూస్: ప్రేమ ఆప్యాయతలకు దూరమైన వృద్ధుల పట్ల మన ప్రేమ కలిగి ఉండాలని వారికి మన వంతు సహాయ సహకారాలు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.వి.సాగర్ పేర్కొన్నారు. శనివారం హెల్ప్ స్వచ్ఛంద సంస్థ మార్టూరు ఓఆర్డబ్ల్యు కె.దుర్గా కుమార్తె, కె.సుకన్య (నిత్య) జన్మదినం పురస్కరించుకుని మార్టూరులోని వెంకయ్య చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమం అన్నదానం చేశారు. బివి సాగర్ మాట్లాడుతూ వృద్ధుల మధ్య జన్మదినం జరుపుకోవడం మంచిదని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకయ్య చారిట బుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు టి.రిజెష్, హెల్ప్ స్వచ్ఛ ంద సంస్థ టీఐ ఎం.ఈ.ఏ.టి.అనిల్ కుమార్, ఏ.ఎన్.ఎం రాధా, అవుట్ పుట్చ్ వర్కర్లు శ్రావణి, కరుణ, మల్లేశ్వరి, కృష్ణవేణి, దుర్గా, పిఈలు సరోజినీ, రమ్య, సామ్రాజ్యం పాల్గొన్నారు.

## తల్లిదండ్రులకు నమ్మకం కలిగేలా అంగన్‌వాడీలు పనిచేయాలి



జరుగుమల్లి, మేజర్న్యూస్: అంగన్వాడి కేంద్రంలో పిల్ల తల్లిదండ్రులకు నమ్మకం కలిగించే విధముగా విధులు చేపట్టాలని టంగుటూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి కే.మల్లేశ్వరి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని నర్సింగ్ హోమ్ గ్రామంలో ఉన్న అంగన్వాడి సెంటర్లో సెక్టార్ సమావేశం కామేపల్లి సెక్టార్ సూపర్వైజర్ ఎల్.విజయ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సమావేశానికి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి కే.మల్లేశ్వరి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ సెక్టార్ సమావేశంలో ప్రతి నెల వారి రిపోర్టులను పరిశీలించారు. అయితే కేంద్రాలు తప్పనిసరిగా సమయం పాలన పాటించి పిల్లల సంఖ్య పెంచేందుకు పిల్లల తల్లిదండ్రులకు నమ్మకం కలిగించే విధంగా విధులు చేపట్టాలన్నారు. విధులు చేపట్టే సమయంలో కార్యకర్తలు, ఆయాలు తప్పనిసరిగా యూనిఫామ్ ధరించాలన్నారు. రెండవ శనివారం తప్పనిసరిగా అంగన్ కేంద్రాలకు సెలవు లేదని కొంతమంది రెండవ శనివారం పాఠశాల తెలవడం లేదని ఈపాటికి తమ దృష్టికి రావడం జరిగిందని మరోసారి కానీ రెండవ శనివారం అంగన్వాడి కేంద్రాలు తెలవకపోతే ఆయా కేంద్రాల కార్యకర్తలు, ఆయాలకు చర్యలు కఠినంగా ఉంటాయని మరోసారి గుర్తు చేశారు. కార్యకర్తలు మారండి మార్పు ఇంకా రాలేదు మార్పు వస్తే మీరే ప్రయోజకులు అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ పరిధిలోని అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## కామేపల్లికి నివాళులర్పించిన నామన



బాపట్ల రూరల్, మేజర్ న్యూస్: బాపట్ల మండలం నరసాయపాలెం గ్రామంలోని ప్రముఖ న్యాయవాది టిడిపి సీనియర్ నాయకులు కామేపల్లి కృషి బాబు అకాల మరణం తమకు తీరని లోటని వారి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించిన బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివ నారాయణ.

## ఉచిత వైద్య శిబిరం



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: బాబా వారి 12వ ఉర్సు సందర్భంగా హాజరత్ మస్తాన్ అవులియా దర్గా లో ఉచిత వైద్య శిబిరము శనివారము నిర్వహిం చారు. ఈ శిబిరంలో బీపీ, షుగర్ పరీ క్షలు చేసి రోగులకు ఉచితముగా మం దులు అందజేశారు. పాల్గొన్న డాక్టర్లు : యు. వీరమ్మ, పి. ఝాన్సీ రాణి,యు. శ్యామల, విజయలక్ష్మి, శ్రీనివాసరావు, వివేకానంద, కె.వి బ్రహ్మం, దర్గా కమిటీ మున్నం వెంకట నాగేశ్వర్ రెడ్డి అధ్యక్షులు, అచ్యుతుని సురేంద్రనాథ్ సెక్రెటరీ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



పుల్లలచెరువు, మేజర్న్యూస్: మండలంలోని అక్కపాలెం గ్రామం బందెల లూథర్ ఫౌండేషన్ వారి 2025 క్యాలెండర్ను యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ శనివారం పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మట్లాడుతూ మండలంలో లూథర్ ఫౌండేషన్ ద్వారా ఎంతో మంది అనాథలకు, ఇబ్బందులలో ఉన్నవారికి సహాయం చేయడం చాలా గొప్పవిషయం అని ఇంకా ముందు రోజులలో మంచి కార్యక్రమాలు చేయాలి తెలిపారు. ఈ ఆవిష్కరణలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## గంగవరం ఎస్సీ ప్రజల దాహార్తి తీర్చిన సర్పంచ్



పుల్లలచెరువు, మేజర్న్యూస్: మండలంలో గంగవరం గ్రామపంచాయతీలోని ఎస్సీ కాలనీలో ప్రజలు మంచినీళ్ల కోసం ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో విషయాన్ని తెలుసుకున్న గ్రామ సర్పంచ్ వెంటనే స్పందించి శనివారం ఎస్సీ పాలెం ప్రజల దాహం తీర్చడానికి బోరు బండితో డ్రిల్లింగ్ చేపించారు. బెజ్జం వేయించినందుకు సంతోషంతో ఎస్సీ పాలెంవాసులు గ్రామ సర్పంచ్ జొన్న వరపు వెంకట్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.



## భాషా కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే దామచర్ల



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరంలోని 3వ డివిజన్ నందు కీ.శే షేక్ మునీర్‌బాషా కుటుంబ సభ్యులును ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ పరామర్శించారు. సాయంత్రం ఒంగోలు నగరంలోని 38వ డివిజన్ నందు గుజ్జల బాలిరెడ్డి కుమారుని వివాహం సందర్భంగా వారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. దామచర్ల వెంట పార్టీ ముఖ్య నేతలు ఉన్నారు.

## ఎపిటీఎఫ్ మండలశాఖకు ల్యాప్ టాప్ బహుకరణ

సి.ఎస్.పురం,మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఎపిటీఎఫ్) మండలశాఖకు విశ్రాంత విద్యాశాఖాధికారి కె.శ్రీనివాసులు, ఉపాధ్యాయు రాలు కె.సౌభాగ్యలక్ష్మి దంపతులు సుమారు 70,000 రూపా యల విలువగల ల్యాప్ టాప్ అందజేశారు. శనివారం స్థానిక మెయిన్ పాఠశాల నందు ఎపిటీఎఫ్ మండల సమావేశం జరిగినది. ఈ సందర్భంగా దాతలు శ్రీనివాసులు సౌభాగ్యలక్ష్మి దంపతులు ఎపిటీఎఫ్ ప్రతినిధులకు ల్యాప్ టాప్ అందజేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ఎపిటీఎఫ్ సంఘం అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయమని ల్యాప్ టాప్ బహుకరించిన దాతలకు ఎపిటీఎఫ్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపు తున్నట్లు అన్నారు. అనంతరం ల్యాప్ టాప్ దాతలను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈసమావేశంలో ఎపిటీఎఫ్ నాయకులు తోట శ్రీనివాసులు, జె.యస్.ఆనంద బాబు, షేక్ నాయబ్ రసూల్, ల్యాప్ టాప్ దాతలు శ్రీనివాసులుసౌభాగ్యలక్ష్మి,ఉపాధ్యాయులు సుబ్బారాయుడు, జి.మల్లికార్జునరాజు, కమ్మనేతి వెంకటేశ్వర్లు, అహ్మద్, సునీతాదేవి, సంజీవరాణి, బి.రవీంద్ర, చంద్రశేఖర్, ఇండ్ల ప్రసాద్, వహీద్, చిన్ననారాయణ, కె.రామసుబ్బారావు, శ్రీహరి, పెంచల నరసయ్య, యం.ప్రసాద్, రవీంద్రబాబు, డి.పున్నమ్మ, మధుబాబు, వై.శ్రీనివాసులు, సరోజనమ్మ, ఎలిజబెత్, సౌజన్య, లక్ష్మి, సాయి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్థల దాత కాసు వెంకటేశ్వరరెడ్డికు ఘన సన్మానం

పొదిలి, మేజర్‌న్యూస్: పొదిలిలోని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న పలు సేవా కార్యక్రమాల పట్ల ఆకర్షితులైన ప్రముఖ ఎన్ఆర్ఐ కాసు చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ కాసు వెంకటేశ్వరరెడ్డి శనివారం పొదిలి మానవత కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మానవత కమిటీ వారు కాసు వెంకటేశ్వరరెడ్డిని శాలువా పూల మాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పొదిలి మానవత ఛైర్మెన్ మువ్వల పార్ధసారధి, కన్వీనర్ కల్లం సుబ్బారెడ్డి, జిల్లా కార్యదర్శి కే యల్లమందా రెడ్డి, అధ్యక్షులు సామంతపూడి నాగేశ్వరరావు, కార్యదర్శి బండి అశోక్, ట్రెజరర్ సోమిశెట్టి చిరంజీవి,జాయింట్ సెక్రెటరీ భూమా సుమంత్, డైరెక్టర్ లు కాటూరి పెదబాబు,ఎక్కలి శేషగిరి, భవాని గ్రూప్స్ పేర్ల శ్రీనివాసరావు, యర్రాంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, జి. శ్రీను, వరికుంట్ల వినోద్ రాజ్, మామిడి వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరరెడ్డి(వైస్) బొగ్గవరపు శ్రీనివాస్, సనగపల్లి నాగేశ్వరరావు, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారం కోసమే రీ సర్వే: తహసిల్దార్

పంగులూరు, మేజర్‌న్యూస్: గ్రామాలలో రీ సర్వే ద్వారా రైతుల మధ్య ఉన్న భూ సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని మండల తాహసిల్దార్ పి సింగారావు అన్నారు. మండలంలోని బైట మంజులూరు గ్రామంలో భూముల రి సర్వే ను శనివారం తాసిల్దార్ సింగారావు ప్రారంభించారు. గ్రామంలో అధికారులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ పి.సింగారావు మాట్లాడుతూ, బైట మంజులూరు గ్రామంలో రిసర్వే కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులతో పాటు గ్రామ సర్పంచి రుక్మిణమ్మ, మాజీ సర్పంచ్ శివరాజు, తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాసరాజు, తిరుమల రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం కోటపాడులో రీసర్వే పై. గ్రామ సభ నిర్వహించారు. ఈ సదస్సులో పాస్ పుస్తకాల కోసం 7, పొలం కొలతల కోసం 5 అర్జీలు రైతుల నుండి స్వీకరించారు.

## పదిసార్లు ఛార్జీల పెంచిన జగన్‌రెడ్డి

**మొదటి పేజీ తరువాయి** ఉన్న కృష్ణపట్నం, వీటీపీఎస్ లను సకాలంలో ప్రారంభించలేదని, దీన్ని కారణంగా చూపి విద్యుత్ కొరతను కావాలని సృష్టించి కమిషన్ల కోసం బహిరంగ మార్కెట్లో అధిక రేట్లకు విద్యుత్తు కొనుగోలు చేయడం వల్ల రూ.2700కోట్లు నష్టం వచ్చిందన్నారు. ట్రాన్స్ ఫార్మర్లు, స్మార్ట్ మీటర్లు లాంటి విద్యుత్ పరికరాలను కమిషన్లకోసం అధికరేట్లకు కొనుగోలు చేయడం వల్ల వేల కోట్ల నష్టం వచ్చింది. కూకట్‌పల్లిలో హిందూజలకు చెందిన 10ఎకరాలు జగన్ బినామీలు కొట్టేసి అందుకు బదులుగా విద్యుత్ ఉత్పత్తి చేయకపోయినా, ఈఆర్సీ వద్దన్నా రూ. 1400 కోట్లు హిందుజలకు ధారాదత్తం చేశారన్నారు. అధిక వడ్డీ రేట్ల వల్ల రూ.10,892 కోట్లు నష్టం వచ్చింది. సెకి ఒప్పందంలో జగన్ రూ.1750 కోట్లు లంచాలు పుచ్చుకున్నారని అమెరికా కోర్టులో కేసు నమోదు అయ్యిందని, ఈ సెకి ఒప్పందం వల్ల విద్యుత్ సంస్థలకు ఏడాది కి రూ.3850 కోట్లు మొత్తం 30 ఏళ్లకు లక్ష కోట్లు వినియోగదారులపై భాగాలు మోపారు. ఇలా జగనే విద్యుత్ చార్జీలు పెంచి ఆయనే ధర్నాలు చేయడం ప్రజలను మోసగించడమే. నేడు రాష్ట్రంలో 20 వేల మెగా వాట్ల విద్యుత్ సామర్థ్యం గల విద్యుత్ ప్లాంట్లు చంద్రబాబు పాలనలో నిర్మించినవే. ఇందువల్లనే రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వగలుగుతున్నాం. అలాగే ఎస్సీ, ఎస్టీ, కొన్ని బీసీ కులవృత్తిదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వగలుగుతున్నారన్నారు. ఆక్వా రైతులకు రూ.1.50కే యూనిట్ విద్యుత్ ఇవ్వగలుగుతున్నామన్నారు.

## ఎస్పీ చొరవతో కిడ్నాప్ కేసులు సుఖాంతం



**మొదటి పేజీ తరువాయి** చేపట్టి పోలీస్ అధికారులు తప్పిపోయిన వారి సమగ్ర సమాచారం సేకరించి వారి కోసం చుట్టు ప్రక్కల ప్రాంతాలు, ఇతర రాష్ట్రాలలో (అస్సాం) గాలించి, సాంకేతికత ఉపయోగిస్తూ 367 మందిని గుర్తించి వారి తల్లిదండ్రులకు క్షేమంగా అప్పగించారు. తప్పిపోయిన తమవారిని వెతికి పట్టుకుని క్షేమంగా తమకు అప్పగించి తిరిగి తమలో ఆనందాన్ని నింపుతున్న జిల్లా ఎస్పీకి, పోలీస్ అధికారులకు సిబ్బందికి వారి కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్‌బాబు, సబ్ డివిజన్ డిఎస్పీలు ఆర్. శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ, నాగరాజు, మహేశ్వరరావు, సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, తదితరులు పాల్గొన్నారు.

## భూ బాధితుల్లో ఆనందం నింపుతాం



**మొదటి పేజీ తరువాయి** వెళ్లే డొంకరోడ్లను కూడా బాగుచేయిస్తామని చెప్పారు. మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు ప్రతి కుటుంబం పేదరికం నుంచి బయటపడేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ నందనవనంలో ఇప్పటికే రీసర్వే పూర్తయినందున ప్రస్తుతం జాయింట్ ఎల్.పి.ఎం. ఫిర్యాదులు ఎక్కువగా వచ్చాయన్నారు. గతంలో నిర్వహించిన గ్రామసభలో కూడా దీనిపైనే ఫిర్యాదులు రావడంతో వాటిలో 35 ఫిర్యాదులను పరిష్కరించినట్లు కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ. లక్ష్మీప్రసన్న, తహశీల్దార్ బి.జనార్ధన్, సర్పంచ్ కొమ్మాలపాటి సునంద, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆగి ఉన్న లారీని బైక్ ఢీకొనడంతో వ్యక్తి మృతి, ఇంకొకరికి తీవ్ర గాయాలు

బల్లికురవ మేజర్ న్యూస్: ఆగిఉన్న లారీనీ బైక్ ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందగా ఇంకొకరికి తీవ్ర గాయాలు అయ్యాయి.ఈ ఘటన బలికురవ మండలంలోని ఈర్లకొండ సమీపంలో శనివారం జరిగింది.బల్లికురవ నుంచి సంతమాగులూరు వెళ్ళే రాష్ట్రీయా రహదారిలో వేగంగా దూసుకొచ్చిన ఓ ద్విచక్రవాహనం రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని ఢీకొట్టింది.దీంతో బైక్ పై ప్రయాణిస్తున్న వెంకటేష్ 35 అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో వ్యక్తి వివేకానంద రెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. గాయాలైన వివేకానంద రెడ్డి నీ చిలకలూరిపేట వైద్యశాలకు తరలించారు. మృతి చెందిన వెంకటేశ్ తమిళనాడు రాష్ట్రానికి చెందిన వాడిగా గుర్తించారు.పోలీసులు ఈ ఘటనపై కేసు దర్యాప్తు చేపట్టారు.

## గాలివీడు ఎంపీడీవోపై దాడి అప్రజాస్వామిక చర్య: ఎంపీడీవో



మద్దిపాడు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ అధికారులపై దాడులు చేయటం అప్రజాస్వామిక చర్యని, దాడులు నిర్వహించినటువంటి వ్యక్తులను కఠినంగా శిక్షించాలని ఎంపీడీవో వి.జ్యోతి అన్నారు. శనివారం నాడు స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో ఇటీవల అన్నమయ్య జిల్లా గాలివీడు మండల ఎంపీడీవో జవహర్ బాబుపై జరిగిన దాడులను ఖండిస్తూ కార్యాలయ సిబ్బంది నల్ల బ్యాడ్జీలను ధరించి, తమ నిరసనను తెలియజేస్తూ, దాడికి పాల్పడినటువంటి వ్యక్తులను కఠినంగా శిక్షించాలని నినాదాలు చేశారు. ఈ నిరసన కార్యక్రమం నందు ఏవో .శ్రీనివాస్ ప్రసాద్, ఈఓపిఆర్డి కె. రఘుబాబు, జూనియర్ అసిస్టెంట్, సుగుణ రావు, టైపిస్ట్ వినోద్ కుమార్, బోర్ మెకానిక్ డి .వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను ఆర్థిక స్వావలంబన లక్ష్యం దిశగా మహిళా సమైక్య



మద్దిపాడు, మేజర్‌న్యూస్ : మహిళలను సంఘటితం చేస్తూ వారి ఆర్థిక స్వలంబన సాధించాలనే లక్ష్యంగా మహిళా సమైక్య పనిచేస్తుందని ఏపిఎం కాకుమాన్ సుబ్బారావు తెలిపారు. శనివారం మద్దిపాడు మండల పరిషత్ కార్యాలయం సమావేశం హాల్లో మహిళా సమైక్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పశు ఆధారిత జీవనోపాదులు పథకం వ్యవసాయతర జీవనోపాదులు, బ్యాంకు లింకేజీ, సామాజిక కార్యక్రమాలు, సంవత్సరం కార్యాచరణ ప్రణాళిక అంశాలపై చర్చ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం కాకుమాను సుబ్బారావు మాట్లాడుతూ మండల సమైక్య కలయికతో సమైక్య ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు సర్ఫ్ కార్యక్రమాలు అమలు ద్వారా నిరుపేద మహిళలను సంగటితం చేస్తూ వారి ఆర్థిక స్వావలంబన సాధించే లక్ష్యంతో సమైక్య పనిచేస్తుందని తెలిపారు. మహిళా సమైక్య ద్వారా ఉమ్మడి జీవనోపాదుల కార్యక్రమాలు కొత్త పనులను గుర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెలుగు సీసీలు మహిళా సమైక్య సంఘం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నిబద్ధత కలిగిన ఉపాధ్యాయుడు నరసింహారావు

### నరసింహారావుకు విద్యార్థుల నివాళి



పంగులూరు, మేజర్‌న్యూస్: విద్యార్థుల భవితవ్యం కోసం నిరంతరం కృషి చేసే నిబద్ధత కలిగిన ఉపాధ్యాయుడు నరసింహారావు అని, వారి అకాల మరణం తీరని లోటు అని పంగులూరు హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కొప్పోలు రమాదేవి అన్నారు. అనారోగ్యంతో ఇటీవల మరణించిన గణిత ఉపాధ్యాయుడు తోట వెంకట నరసింహారావు కు పంగులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు శనివారం ఘన నివాళులర్పించారు. నరసింహారావు 2017 సంవత్సరంలో పంగులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడుగా చేరి 2023 వ సంవత్సరంలో రేణింగవరం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు బదిలీ అయ్యారు. అనారోగ్యం వల్ల తేదీన నరసింహారావు మృతి చెందారు. ఈ సందర్భంగా శనివారం నాడు జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కొప్పోలు రమాదేవి మాట్లాడుతూ, నరసింహారావు నిబద్ధత కలిగిన ఉపాధ్యాయుడని, విద్యార్థుల భవితవ్యం కోసం కష్టపడి పనిచేసేవారని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీగిరి శ్రీనివాసరావు, దుర్గా వరప్రసాద్ రావు, శాంతి, ఉమాదేవి తదితరులు మాట్లాడారు.

# తెదేపా నాయకుడి అంతిమయాత్రలో ఎమ్మెల్యే నరేంద్రవర్మ



బాపట్ల రూరల్, మేజర్ న్యూస్: బాపట్ల మండలం నరసాయపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ హైకోర్టు న్యాయవాది కామేపల్లి కృషి బాబు పార్థివ దేహానికి తెలుగుదేశం పార్టీ జెండా కప్పి ఘన నివాళులర్పించి అనంతరం వారి అంతిమ యాత్రలో పాల్గొని కృషి బాబు పాడే మోసిన బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కామేపల్లి కృషి బాబు మరణం తెలుగుదేశం పార్టీ కి వ్యక్తిగతం గా తనకి తీరని లోటు అని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ తెలియచేశారు. తెలుగుదేశం పార్టీ ఎ కార్యక్రమానికి పిలుపునిచ్చిన బాధ్యత గా తీసుకుని విజయవంతం చేయడం లో ముఖ్య పాత్ర పోసించే వారు అని అన్నారు. నరసాయపాలెం గ్రామ అభివృద్ధి కి ఎంతో పాటు పడిన కృషి బాబు ఈ రోజు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరం అని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అని విధాల అండగా వుంటుంది అని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ ముప్పలనేని శ్రీనివాసరావు, బిజెపి యార్లగడ్డ లక్ష్మీనారాయణ, చారువాక, తెలుగుదేశం పార్టీ నాయకులు మానం విజేత, తెలుగుదేశం,జనసేన,బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: తిరుమల తిరుపతి దేవస్థానములు తిరుపతి దాస సాహిత్య ప్రాజెక్టు వారి శ్రీ పద్మావతి శ్రీనివాస భజన మండలి 25 వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో, శ్రీ అలివేలుమంగ,పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.బొలిశెట్టి వెంకట సునీల్ కుమార్-శ్రీలక్ష్మి,కాకరపర్తి శ్రీనివాసరావు-లావణ్య దంపతులు కళ్యాణం లో పాల్గొని పూజలు చేశారు.స్వామివారి కల్యాణమును అద్దేపల్లికి చెందిన ఆగమ వర్యులు శ్రీమాన్ దీవి నాగశేషు(శేషుబాబు) భక్తులచే పూజలు జరిపించారు. ముఖ్యఅతిథిగా తిరుమల తిరుపతి దేవస్థానం దాససాహిత్య ప్రాజెక్టు కృష్ణా,గుంటూరు జిల్లాల ఆర్గనైజర్ తమ్మన సాంబశివరావు విచ్చేశారు.ఈ కార్యక్రమాలను వ్యవస్థాపకులు తూనుగుంట్ల చాముండేశ్వరి,కోట సంధ్యారాణి, తూనుగుంట్ల కన్యాకుమారి, బూర్లె అరుణకుమారి,మాటూరు గృహలక్ష్మి,బూర్లే ధనలక్ష్మి, పులికొండ దేవసేన ఆండాల్,మానేపల్లి శైలజ కుమారి,భజన మండలి సభ్యులందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఫార్మా శాస్త్రవేత్త కాపు రంజిత్ కి పిహెచ్‌డి ప్రధానం



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం చెరువు జమ్ములపాలెం గ్రామానికి చెందిన కాపు వెంకట కమలాకరరావు పద్మ దంపతుల కుమారుడు ఫార్మా శాస్త్రవేత్త కాపు రంజిత్ మచిలీపట్నం లోని కృష్ణా యూనివర్సిటి నుంచి డెవలప్ మెంట్ అండ్ వాలిడేషన్ ఆఫ్ ఆర్ పి-హెచ్ పిఎల్సి మెథడ్స్ ఫర్ సెలెక్టెడ్ యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రిడిఎంట్స్ అండ్ డోసేజ్ ఫార్మ్స్ అనే అంశం పై జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన శాస్త్రవేత్త, బాపట్ల ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డా తలశిల గోపాలకృష్ణ మూర్తి మార్గదర్శకత్వం లో పిహెచ్.డి పట్టా పొందారు. రంజిత్ తన పరిశోధనల్ని పలు జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్ లో రీసెర్చ్ ఆర్టికల్స్ గా ప్రచురించారు. డా కాపు రంజిత్ గతంలో ప్రముఖ ఫార్మా కంపెనీలైన సాప్కో, అరబిందో, అపొటెక్స్ లలో అనలిటికల్ రీసర్చ్ అండ్ డెవలప్మెంట్ సీనియర్ శాస్త్రవేత్తగా పనిచేశారు.బాపట్ల కాలేజీ ఆఫ్ ఫార్మసీ లో కొంతకాలం ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ, ఎనాలిసిస్ అసోసియేట్ ప్రొఫెసర్, హెచ్ ఓ డి గా పనిచేశారు. ప్రస్తుతం విశాఖపట్టణం లోని సయోన్క్స ఫార్మస్యూటికల్స్ యూనిట్-2 లో క్వాలిటీ అస్యూరెన్సు విభాగం లో జనరల్ మేనేజర్ గా పనిచేయుచున్నారు. పిహెచ్.డి పట్టా పొందిన రంజిత్ కు సయోన్క్స ఫార్మస్యూటికల్స్ యాజమాన్యం, బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ కార్యవర్గం, బాపట్ల ఫార్మసీ కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, పలువురు బంధుమిత్రులు అభినందనలు తెలిపారు.

# బాలల హక్కుల వివక్ష చూపిన వారిపై చర్యలు




బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి శనివారం చీరాల నందు గల హైదర్ పేట ఎంపీపీ స్కూల్ ను సందర్శించి రికార్డ్స్ పరిశీలించి, పిల్లల తో మాట్లాడటం జరిగింది. అలాగే మెనూ పరిశీలించి పాఠశాల సిబ్బంది తో బాలల పట్ల ఎలాంటి వివక్షత చూపిన బాలలకు హక్కులకు భంగం కలిగించిన కమిషన్ తగు చర్యలను తీసుకుంటుందని చెప్పారు. అలాగే ఉపాధ్యాయులు బాలల యొక్క భవిష్యత్తుకి పునాదులు వేసే మార్గదర్శకులుగా ఉండాలని తెలియజేశారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ పిల్లల హక్కులకు భంగం కలిగిస్తే వారి మీద జువినల్ జస్టిస్ యాక్ట్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. హెయిర్ పేట నందు గల అంగన్వాడి సెంటర్ ను సందర్శించి గుడ్లు, ఇతర స్టాకు పరిశీలించి రిజిస్టర్స్ ను తనిఖీ చేశారు. పిల్లలు అందరికీ పౌష్టికాహారం అందేలా చూడాలి ఎవ్వరూ కూడా రక్తహీనతతో బాధ పడకూడదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ ప్రొబిషన్ ఆఫీసర్ సౌందర్య, మహిళ, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఉమా, బాలల సంక్షేమ కమిటీ సభ్యురాలు నీలిమ, ఎస్సై రాజ్యలక్ష్మి, చైల్డ్ కేర్ ఇనిస్ట్యూషన్స్ ఇన్చార్జులు, మేనేజ్మెంట్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది, సఖి సిబ్బంది, శిశు గృహ సిబ్బంది, బాపట్ల జిల్లాలోని అందరూ సిడిపిఓ, సూపర్వైజర్స్ పాల్గొన్నారు.

# ఏరియా వైద్యశాలను సందర్శించిన నామన



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం శ్రీ పొట్టి శ్రీరాములు ఏరియా వైద్యశాల ను సందర్శించిన బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ. రోగులకు అందవలసిన మధ్యాహ్న భోజన పథకంలో జరుగుతున్న అవకతవకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తదుపరి పేషంటు వార్డులన్నీ సందర్శించి శానిటేషన్ విభాగాన్ని పరిశీలించి భోజనంలోని అవకతవకలపై ఆర్ ఎం ఓ సుజాత లక్ష్మితో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి డెవలప్మెంట్ కార్యవర్గ సభ్యురాలు ఉమ్మడి గుంటూరు జిల్లా లీగల్ సెల్ జిడుగు విజయమాధురి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# పోలీస్ లాంఛనాలతో ఏఎస్ఐ అంత్యక్రియలు



బాపట్ల మేజర్ న్యూస్: దాసరి కొండయ్య మృతి పట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి సంతాపం తెలిపారు. బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో ఎఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న దాసరి కొండయ్య, డిసెంబర్ 25 బుధవారం ప్రమాదవశాత్తు మృతి చెందారు. దాసరి కొండయ్య పార్థివ దేహాన్ని డిసెంబర్ 28 శనివారం చీరాల పట్టణం ఆనందపేట లోని వారి స్వగృహం నందు ఉంచగా చీరాల 2 వ పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అహ్మద్ జానీ, వెల్ఫేర్ ఆర్.ఐ శ్రీనివాసరెడ్డి ఇతర పోలీసు అధికారులు, సహ ఉద్యోగులు పూలమాలలు వేసి సంతాపం తెలియజేశారు. దాసరి కొండయ్య 1982 సంవత్సరంలో కానిస్టేబుల్ గా పోలీస్ శాఖలోకి ప్రవేశించి ఉమ్మడి గుంటూరు జిల్లాలో అనేక పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించి ఏఎస్ఐగా పదోన్నతి పొంది ప్రస్తుతం బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ అకాలముగా స్వర్గస్తులైనారు. ఏఎస్ఐ దాసరి కొండయ్య మృతిపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి సంతాపం తెలియజేశారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన కుటుంబానికి పోలీస్ శాఖ అండగా ఉంటుందని, శాఖాపరంగా కుటుంబానికి రావాల్సిన అన్ని రకాల పరిహారాలు, రాయితీలు సకాలంలో అందించడానికి కృషి చేస్తామని ఎస్పీ తెలిపారు.తీవ్ర శోకసంద్రంలో వున్న దాసరి కొండయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, దగ్గరుండి పోలీస్ శాఖ అధికార లాంఛనాలతో పార్థివ దేహానికి అంత్యక్రియలు నిర్వహించాలని చీరాల 2 వ పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నాగ భూషణం, బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అహ్మద్ జానీ లను ఎస్పి ఆదేశించారు.జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు ఏఎస్ఐ పార్థివ దేహానికి పోలీస్ అధికారులు పూలమాల వేసి ఘన నివాళి అర్పించింది, దాసరి కొండయ్య కుటుంబ సభ్యులకు మట్టి ఖర్చుల నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు రూ.25,000/- నగదును వెల్ఫేర్ ఆర్.ఐ శ్రీనివాసరెడ్డి అందించారు. అనంతరం శృంగార పేట సమీపంలో గల స్మశాన వాటికలో పోలీస్ శాఖ అధికార లాంఛనాలతో ఏఎస్ఐ దాసరి కొండయ్య పార్థివ దేహానికి అంత్యక్రియలు నిర్వహించారు.

# జాతీయ యోగాసన పోటీల ప్రారంభోత్సవంలో కళ్లం హరినాథ్‌రెడ్డి



బాపట్ల, మేజర్‌న్యూస్: ఇండియన్ యోగా ఫెడరేషన్ ఆధ్వర్యంలో తొలిసారిగా 43వ జాతీయ యోగాసన పోటీలు ధన్‌బాద్‌లో నిర్వహించనున్నారు. ఈ పోటీలు డిసెంబర్ 28 నుండి 30 వరకు క్రెడాయ్ వరల్డ్‌లో జరుగుతున్నాయి, జార్కండ్ రాష్ట్రంలోని ధన్బాద్ లో జరుగుతున్న నేషనల్ యోగాసన ఛాంపియన్షిప్ 2024 -25 కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ నుంచి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇండియన్ యోగ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ కళ్ళం హరినాద్ రెడ్డి, జ్యోతి ప్రజ్వలన చేశారు. ధన్బాద్, చీఫ్ కరస్పాండెంట్, ఇండియన్ యోగా ఫెడరేషన్ ఆధ్వర్యంలో తొలిసారిగా 43వ జాతీయ యోగాసన పోటీలు ధన్బాద్ లో నిర్వహించనున్నారు. 43వ జాతీయ యోగాసన క్రీడా పోటీలు డిసెంబర్ 28 నుంచి 30 వరకు క్రెడాయ్ వరల్డ్ స్కూల్లో జరగనున్నాయి. దేశంలోని 28 రాష్ట్రాలు, 7 కేంద్రపాలిత ప్రాంతాల నుంచి దాదాపు 800 మంది క్రీడాకారులు,100 మంది అధికారులు పోటీలో పాల్గొనేందుకు ధన్బాద్ కు చేరుకుంటున్నారు. పోటీకి సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. డిసెంబర్ 28 మధ్యాహ్నం 2 గంటలకు పోటీలు ప్రారంభమవు తాయి. యోగా జార?ండ్ చైర్మన్ రితేష్ శర్మ, అధ్యక్షుడు మహావీర్ ప్రసాద్ మహతో, వైస్ ప్రెసిడెంట్ హరిఓమ్ శర్మ, ఆర్గనైజింగ్ సెక్రటరీ అండ్ ట్రెజరర్ అలోక్ కుమార్, కో-ఆర్గనైజింగ్ సెక్రటరీ బ్యూటీ కుమారి, జనరల్ సెక్రటరీ అరవింద్ కుమార్, జాయింట్ సెక్రటరీ రాహుల్ ఆనంద్, కౌశల్ సింగ్, లతాదేవి, కవితా కుమారి, అభిమన్యు ఈ కార్యక్రమంలో కుమార్, రవికుమార్ మాలాకర్, అమృత్ కుమార్ మహతో, శ్వేతా ఆర్య, మోను కుమార్, పింటు కుమార్, అంజలి కుమారి, అల్లాడి రవికుమార్, శ్రీమన్నారాయణ తదితరులు న్నారు. పోటీ గురించిన సమాచారాన్ని యోగా జార్కండ్ జనరల్ సెక్రటరీ అరవింద్ కుమార్ తెలిపారు.

# పౌరసరఫరా గోదాము తనిఖీ చేసిన ఆర్డీవో



అద్దంకి మేజర్ న్యూస్. పౌరసరఫరా గోదామును చీరాల ఆర్డీవో చంద్రశేఖరనాయుడు శనివారం తనిఖీ చేశారు. మాసాంతం తనిఖీలో భాగంగా శనివారం మధ్యాహ్నం రామ్ నగర్ ఏఎంసీ ఆవరణలోని గోదాము అందులోని నిల్వలను ఆయన పరిశీలించారు. దస్త్రాల్లోని వాటికి, క్షేత్రస్థాయిలోని-నిల్వలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పౌరసరఫరా వ్యవస్థ పట్ల ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా అధికార యంత్రాంగం వ్యవహరించాల్సి ఉందని సూచించారు. ఎలాంటి వ్యత్యాసాలు లేకుండా నిల్వల పట్ల నిరంతరం పర్యవేక్షిస్తుండాలని ఉపతహసీల్దార్ రామకృష్ణకు సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జీ శ్రీచరణ్, ఆర్ఎస్ఐ శంకర్(రామారావు), సిబ్బంది పాల్గొన్నారు. ప్రజావిజ్ఞప్తుల పరిష్కార వేదికలో దాఖలైన అర్జీదారుడిని ఆర్డీవో చంద్రశేఖరనాయుడు స్వీయ పరిశీలన చేశారు. ఇంటి నివేశన స్థలం కావాలంటూ ఎం.శ్రీనివాసరావు గతంలో అర్జీ దాఖలు చేశారు. దీనిపై క్షేత్రస్థాయిలో ఆర్డీవో పరిశీలన చేసి, తాత్కాలిక ప్రాతిపదికన నివేశన స్థలం కేటాయించాల్సిందిగా తహసీల్దార్ శ్రీచరణ్ కు సూచించారు.

# శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో ఉత్తర, పశ్చిమ ద్వారం ఏర్పాటు



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామంలో ప్రసిద్ధి గాంచిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినం కోసం భక్తుల సందర్శనార్థం ఏడాదికి 24 ఏకాదశులు వస్తాయి. సూర్యుడు ఉత్తరాయణానికి మారే ముందు వచ్చే ధనుర్మాస శుద్ధ ఏకాదశినే వైకుంఠ ఏకాదశి లేదా ముక్కోటి ఏకాదశి అంటారు. సూర్యుడు ధనుస్సులో ప్రవేశించిన అనంతరం మకర సంక్రమణం వరకు జరిగే 'మార్గం' మధ్య ముక్కోటి ఏకాదశి వస్తుంది. ఈ రోజున వైకుంఠ వాకిళ్లు తెరుచుకొని ఉంటాయని వైష్ణవాలయాలలో గల ఉత్తర ద్వారం దగ్గర భక్తులు తెల్లవారుజామునే భగవద్దర్శనార్థం వేచి ఉంటారు అందులో భాగంగా తర్లుపాడు శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ఆలయ ధర్మ కర్తలు జవ్వాజి విజయ భాస్కర్, ఈఓ ఈడ్పుగల చెన్నకేశవ రెడ్డి, వీరభద్ర స్వామి ఆలయ ధర్మకర్త నేరెళ్ల సాంబ శివరావు వారి ఆధ్వర్యంలో దాతల సహకారంతో శ్రీ వీరభద్ర స్వామి ఆలయం ను శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంను కలుపుతూ పశ్చిమ ద్వారం ఏర్పాటు చేశారు. దాతలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కొలగట్ల భాస్కర్ రెడ్డి, కుందురు చిన్నకాసిరెడ్డి, దోగిపర్తి హరిబాబు, భవనం రామకృష్ణారెడ్డి, జవ్వాజి వెంకటేశ్వర్లు, కొప్పుల కాశిరెడ్డి,షేక్ ఓం తదితరులు పాల్గొన్నారు.



## పేదవిద్యార్థులకు చేయూత అభినందనీయం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని సి.నాగులవరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న కె.అగ్రహారం గ్రామం ఎస్టీ కుటుంబాలకు చెందిన ఐదుగురు పేద విద్యార్థినులకు శనివారం ఒకరోజు యూనిఫాం ధరించడానికి దుస్తులు అదే విధంగా పాఠశాలకు రావడానికి ఆటోఖర్చుల నిమిత్తం ఐదు నెలలకు రూ.15వేలు నగదును పియంసి చైర్మన్ యర్రగుడ్డి ప్రభాకర్ విద్యార్థినులకు అందజేశారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు యం.కుమారి మాట్లాడుతూ విద్యాభివృద్ధికి చేయూత ఇవ్వడం అభినందనీయమని పేదవిద్యార్థినులకు అండగా నిలబడి రవాణా ఖర్చులు యూనిఫామ్ దుస్తులు అందజేసిన పియంసి చైర్మన్ ప్రభాకర్‌కు పాఠశాల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలువుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రూ.20లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని యడవెల్లిలో సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించిన తెలుగుదేశంపార్టీ మండల కన్వీనర్ ఏరువా మల్లికార్జున రెడ్డి టెంకాయ కొట్టి ప్రారంభించారు. సీసీరోడ్ల నిర్మాణం కోసం 20లక్షలు నిధులు మంజూరు చేయించిన ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. తెలుగుదేశంపార్టీ మండల కన్వీనర్ ఏరువా మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ 20లక్షల వ్యయంతో సీసీ రోడ్లు పనులను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యక్కంటి మల్లారెడ్డి, పాపయ్య, శేఖర్ బాబు, ఎస్‌కే మంజూరు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అన్నమయ్య జిల్లాలో ఎంపీడీవో పై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

కొనకనమిట్ల మేజర్‌న్యూస్: డిసెంబర్ 28 అన్నమయ్య జిల్లా గాలివీడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జవహర్ బాబు పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక కార్యాలయం వద్ద పంచాయతీరాజ్ యూనిట్ సభ్యులు శనివారం నిరసన చేపట్టారు. దాడి చేయడానికి ఖండిస్తూ నినాదాలు చేశారు.నిరసన తెలిపిన వారిలో ఎంపీడీవో ఈశ్వరమ్మ, ఈఓఆర్‌డి శ్రీదేవి, ఏపీవో బులెన్ రావు,మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# సూర్య దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని పోలీస్ స్టేషన్లో ఎస్సై వి.మహేష్ చేతులమీదుగా సూర్య దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. క్రమంలో ఎస్ఐ వి.మహేష్ మాట్లాడుతూ సూర్య దినపత్రిక ప్రజలకు ప్రభుత్వానికి మధ్యలో వారధిగా పనిచేస్తూ ప్రజల మన్ననలు పొందాలని, సత్యం వైపు గమనం. గమ్యం నివాదంతో వార్తల వెనుక వాస్తవాన్ని సమగ్రమైన కథనాలతో ప్రజలకు అందించే కర్తవ్యాన్ని కొనసాగించాలని పాఠకుల ప్రజల విశేష ఆదరణతో సూర్య దినపత్రిక అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నానన్నారు. అంచలంచెలుగా సూర్యదినపత్రిక అభివృద్ధి చెందాలని తాను ఆకాంక్షించునట్లు తెలియజేశారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పెద్ద దోర్నాల జనసేన



పార్టీ మండల కన్వీనర్ కేతి వెంకట మురళి, హర్షద్, పాత్రికేయ మిత్రులు, కందుల కాశిరెడ్డి, డోలు శ్రీకాంత్, దగ్గుల శివకృష్ణారెడ్డి, మంత్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ రచయితల మహాసభలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: 6వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు శనివారం విజయవాడలోని కేబిఎన్ కళాశాల ఆవరణలో అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు ప్రాంగణంలో ప్రారంభమైయ్యాయి. ఈనాడు వ్యవస్థాపకులు కీ.శే చెరుకూరి రామోజీరావు సభ వేదిక నుండి సుప్రీంకోర్టు పూర్వప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నూతలపాటి వెంకటరమణ ఆరవ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలను ప్రారంభించారు. డాక్టర్ మండలి బుద్ధ ప్రసాద్, ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, మార్గదర్శి మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి శైలజ కిరణ్, విజయవాడ శాసనసభ్యులు సుజనా చౌదరి,డాక్టర్ ఎన్.తులసీరెడ్డి, ప్రముఖ వాగ్గేయ కారుడు గోరంటి వెంకన్న, సినీ గేయకవి భువన చంద్ర ప్రముఖ సైంటిస్ట్ సతీష్‌రెడ్డి జస్టిస్ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వివిధ రచయితలు రచించిన గ్రంథాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కర్తగా కళామిత్రమండలి సంస్థ జాతీయ అధ్యక్షులు నూనె అంకమ్మరావు, మహిళా ప్రతినిధుల సదస్సుకు అధ్యక్షురాలుగా తేళ్ళ అరుణ, యువ కలాల సమ్మేళనానికి సమన్వయ కర్తలుగా సింహాద్రి జ్యోతిర్మయి, తన్నీరు బాలాజీ వ్యవహరించారు. మిడ సల మల్లికార్జునరావు, పరాంకుశం కృష్ణవేణి, బీరం అరుణ బండారు సునీత యువకవి కందుల మధు, గుంటూరు సత్యనారాయణ, డాక్టర్ సంత వేలూరి కోటేశ్వరరావు ప్రతినిధులుగా పాల్గొన్నారు.

# గాలివీడు ఎంపిడివోపై దాడి చేసిన దోషులను కఠినంగా శిక్షించాలి

### జిల్లా పరిషత్ ఉద్యోగులు డిమాండ్



ఒంగోలు, మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా గాలివీడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జవహర్ బాబుపై జరిగిన దాడిని ఖండిస్తూ, దాడి చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని జిల్లా పరిషత్ ఉద్యోగులు డిమాండ్ చేశారు. దాడిని ఖండిస్తూ కార్యాలయం ఎదుట నిరసన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా గాలివీడు యంపిడిఓపై జరిగిన దాడిని ఖండిస్తు దోషులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగస్తులలో మానసిక స్థైర్యం పెరిగేలా ప్రభుత్వ చర్యలు ఉండాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు మేరకు ఉద్యోగస్తులందరు పనిచేస్తారని, రాజకీయ పార్టీల పరంగా కాదని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి స్పందించి బాధిత ఉద్యోగిని పరామర్శించడం ఉద్యోగులందరిలో ధైర్యాన్ని నింపిందని, ఉద్యోగులు స్వేచ్ఛగా విధులు నిర్వహించడానికి ఇది ఎంతో అవసరం అని చెప్పారు. దోషులకూ తగిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# రేగులచెలకలో రెవెన్యూ సదస్సు

### భూఆక్రమణలపై గ్రామస్థుల ఫిర్యాదు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని రేగులచెలక గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సు కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా రేగులచెలక పంచాయతీ రెవెన్యూ ప్రభుత్వ, పశువుల బీడు భూములు గ్రామానికి సంబంధం లేని ఇతర గ్రామాలకు చెందిన పలువురు భూఆక్రమణదారులు రెవెన్యూ అధికారులను సిబ్బందిని ప్రలోభపెట్టి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకుని రియల్ వ్యాపారం చేపట్టినట్లు అక్రమ రిజిస్ట్రేషన్లు రద్దుచేసి గ్రామస్థులకు న్యాయం చేయాలని పలువురు రెవెన్యూ సదస్సుల మండల ప్రత్యేక అధికారిణి, కందుల ఓబులురెడ్డి ప్రాజెక్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విజయజ్యోతి, తహశీల్దార్ డి.మంజునాథరెడ్డికి పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు సంభందించి రెవెన్యూ భూసమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సర్పంచ్ బత్తుల కృష్ణకుమారి రమణయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు




నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ నాయకత్వంలో టిడిపి కూటమి ప్రభుత్వం దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న రైతుల రెవెన్యూ భూసమస్యల పరిష్కరించడానికి ప్రత్యేకంగా గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు ప్రజలు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సదస్సుల మండల ప్రత్యేక అధికారిణి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విజయజ్యోతి, తహశీల్దార్ మంజునాథరెడ్డి, సర్పంచ్ బత్తుల కృష్ణకుమారి రమణయ్య (మండల తెలుగుయువత అధ్యక్షుడు), అంబవరం సర్పంచ్ కొండూరు కొండయ్య, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్థులు, రైతులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన గిద్దలూరు తహసీల్దార్ కార్యాలయం ఆవరణం నందు ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ అభిబ్ ఖాన్ ఆధ్వర్యంలో వివిధ రకాల మొక్కలు నాటే కార్యక్రమాన్ని శనివారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెట్టును మనము కాపాడితే ఆచెట్లు మనల్ని కాపాడుతూ ఉంటాయాని మానవాళి మనుగడకు అవసరమైన సంపదలో వృక్షరక్షణ ఆవశ్యకతను తెలియచేస్తుందని వాతావరణ కాలుష్యం పర్యావరణ పరిరక్షణకు జీవ వైద్యమునకు ఎంతో ప్రాముఖ్యత ఉందని తెలిపారు. ఈకార్యక్రమంలో రాచర్ల విశాలాంధ్ర విలేఖరి కాకి అంకయ్య, సూర్యా విలేకరి నెమిలి గుండం భారతీయ జనతా పార్టీ గిద్దలూరు కో కన్వీనర్ గుమ్మారాముడు, నీలోజీ సురబయ్య పాల్గొన్నారు.

## మాజీ ప్రధాన మంత్రి వాజ్‌పేయ్ విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలి



పొదిలి, మేజర్‌న్యూస్: రాజనీతిజ్ఞుడు, గొప్ప రచయిత, భారతరత్న, మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్ పేయి శతజయంతి జ్ఞాపకార్థం పొదిలి పట్టణంలో విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, అమరావతి ఫౌండేషన్ చైర్పర్సన్ బెల్లంకొండ విజయలక్ష్మి ఆధ్వర్యంలో స్థానిక బిజెపి నాయకులు నగర పంచాయతీ కమిషనర్‌ను కలిసి విజ్ఞాపన పత్రం అందించారు. స్థానిక బిజెపిసీనియర్ నాయకులు మాగులూరి రామయ్య, మండల బిజెపి అధ్యక్షులు సూరెడ్డి శ్రీనివాసరెడ్డి, సయ్యద్‌ఖాదర్‌భాష, పువ్వాడ నారాయణ,మురళి, శ్రీను, యుద్ధం మహేష్, వెంకటకుమార్ బిజెపి కార్యకర్తలు, వాజ్ పేయ్ అభిమానులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓపై దాడికి ఉద్యోగుల నిరసన



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా గాలివీడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జవహర్ బాబుపై జరిగిన దాడిని నిరసిస్తూ శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఉద్యోగులు సిబ్బంది నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా మండల పరిషత్ జూనియర్ అసిస్టెంట్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల మీద నాయకులు దాడి చేయడం హేయమైన చర్య అని దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని మరొకసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 'మన చికెన్ సెంటర్'ను ప్రారంభించిన యోరిచర్ల డానీ

చీరాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని హైయర్ పేటలో శనివారం నూతన మన చికెన్ సెంటర్ ప్రారంభోత్సవం జరిగింది. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా యెరిచర్ల డానీ పాల్గొన్నారు. ఈసందర్భంగా డానీ మాట్లాడుతూ ఈచికెన్‌షాప్‌ను చీరాల ప్రజలందరు ఆదరించాలన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కరించేందుకే రెవెన్యూ సదస్సులు: వేణుగోపాల్



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు పంచాయతీ కార్యాలయం వద్ద రెవెన్యూ సదస్సు నిర్వహించారు. సదస్సుకు గ్రామ సర్పంచ్ ధారా రవికిరణమయి అధ్యక్ష వహించారు.ముఖ్యఅతిథిగా పాల్గొన్న రెవిన్యూ సదస్సు మండల ప్రత్యేక అధికారి వేణుగోపాల్ మాట్లాడుతూ ఎప్పటినుంచో అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ ఆదేశానుసారం రెవిన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామన్నారు.సదస్సులో పలు సమస్యలపై 60 దరఖాస్తుల వరకు ప్రత్యేక అధికారికి అందించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్ వెంకటరమణ, కార్యదర్శి కోట శ్రీనివాసరావు,డీసీ చైర్మన్ యర్రంశెట్టి కరుణ శ్రీనివాసరావు,కనపర్తి సుందర రావు,దేవాలయ శాఖ అధికారులు, భట్టిప్రోలు విఆర్వో కాళీకృష్ణ తో పాటు పలు గ్రామాల వీఆర్వోలు,ప్రజలు,మహిళలు పాల్గొన్నారు.

## రీసెర్వేపై ప్రజల్లో అవగాహన ర్యాలీ




రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ రీ సర్వే కార్యక్రమం చేపడుతుందని భూ సమ స్యల తో బాధపడుతున్న వారు ఈ సర్వే కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల తహశీల్దార్ మోర్ల శ్రీనివాసరావు సూచించారు. శనివారం రూరల్ మం డలం ఉప్పూడి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - ఆంధ్ర ప్రదేశ్ రీసర్వే ప్రాజెక్ట్ ప్రారంభోత్సవ ర్యాలీని నిర్వ హిం చారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ గ్రామం లో ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమం ఈ ర్యాలీ ద్వారా ప్రజలను చైతన్య వంతులను చైతన్య పరు స్తున్న ట్లు తహశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవి న్యూ సిబ్బంది వీఆర్ఏలు వీఆర్వోలు పంచాయతీ కార్య దర్శి గ్రామ వార్డు సభ్యులు సచివాలయ ఉద్యోగు లు పాల్గొన్నారు.

## గాలివీడు ఎంపీడీవోపై దాడిని ఖండించిన ఎంపీడీవో వసంతరావు నాయక్



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా గాలివీడు మండలం ఎంపీడీవో జవహర్ బాబుపై అదే ప్రాంతానికి చెందిన వైసిపి నాయకులు దాడి చేయడంపై పుల్లలచెరువు మండల ఎంపీడీవో వసంతరావు నాయక్ ఖండించారు. ఒక మండల అధికారిని బెదిరించి చేయి చేసుకోవడం సరైన పద్ధతి కాదని దోసులను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని పుల్లలచెరువు మండల ఎంపీడీవో అన్నారు. అలాగే నల్ల రిబ్బన్లు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏవో మరియదాసు, ఈఓపిఆర్డి శ్రీనివాసులు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రేస్ సర్వీస్ సొసైటీ పండుగ కానుక

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం బేతని లేప్రోసీ కాలనీ లో గల కుష్టు వ్యాధి గ్రస్తులకు సుమారు 134 కుటుంబాలకు క్రిస్మస్, నూతన సంవ త్సరము సందర్భంగా బియ్యం, నూతన వస్త్రములు, దుప్పట్లులను ఉచితముగా ఖమంలోని గ్రేస్ సర్వీస్ సొసైటీ వారు పంపిణి చేశారు. సంస్థ సిబ్బంది మాట్లాడుతు ఈరోజు ఆంధ్ర తెలంగాణలో సుమారు 650 కుంటుంబలకు బియ్యం, దుస్తులు, దుప్పట్లు పంపిణీ చేస్తున్నటు తెలిపారు.ఈ కార్యక్రమానికి అతిథులుగా పాల్గొన్నబేతని కాలని సచివాలయం ఉద్యోగులు డి ప్రియాంక వార్డ్ అడ్మిన్ సెక్రటరీ, డి శ్రావణి వార్డ్ ఉమెన్ ప్రొటెక్షన్ సెక్రెటరీ మట్లాడుతూ సంస్థ వారు చేయుచున్న మంచి పనిని అభినందించినారు.ఈ కార్యక్రమములో సంస్థ సిబ్బంది రమేష్, కాలానీ ప్రెసిడెంట్ పెద్దలు పాలుగొన్నారు

# చట్టాలపై మహిళలు అవగాహన పెంచుకోవాలి



కొమరోలు, మేజర్‌న్యూస్: చట్టాలపై అవగాహన అనేది మహిళలకు ప్రత్యేకంగా అవసరమైనదని శనివారం నాడు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, జాతీయ మహిళా కమిషన్ ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన విధాన్సే సమాధాన్ కార్యక్రమంలో ఎంపీడీవో సయ్యద్ మస్తాన్వలి తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపీపీ అమూల్య, ఎంపీడీవో మస్తాన్ వలిలు మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో ఉపాధి కూలీలు, పొదుపు మహిళలు, వికలాంగులు, నిరుపేదలైన వారికి చట్టాలపై అవగాహన కలిగించటం, వారికి తోడ్పాటు అందించటమే లక్ష్యంగా జాతీయ న్యాయ సేవాధికార సంస్థ పనిచేస్తుందని, అందులో భాగంగా ఏర్పాటు చేసిన ఇటువంటి కార్యక్రమాలను మహిళలు ఉపయోగించుకొని చట్టాలపై అవగాహన పెంపొందించుకొని చట్టం ప్రకారమే సమాధానం చెప్పే విధంగా ఎదగాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఇఓఆర్‌డి బ్రహ్మయ్య, పిఆర్‌ఏఈ వీరయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ వసంత, ఏపీవో మహాలక్ష్మి, ఎపిఎం రంగనాయకులు న్యాయ సేవాధికారి సంస్థ సిబ్బంది ఉషశ్రీ, పారా లీగల్ సిబ్బంది బాబ్జి, సుధీర్, ఖాజావలి, ఆయా స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: రైతులకు ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ ఓబులేసు పేర్కొన్నారు.శనివారం మండల కేంద్రంలో రెవెన్యూ సదస్సును ఏర్పాటు చేశారు. గత వైసిపి ప్రభుత్వం చేపట్టిన భూ సర్వే వలన రైతులకు ఇబ్బందులు పడ్డారని అన్నారు. భూ సర్వే చేసిన గత ప్రభుత్వం రైతుల మధ్య విభేదాలు వచ్చే విధంగా చేయడం జరిగిందని కానీ ఇప్పుడు రైతుల సమస్యలను పరిష్కారం చేసేందుకు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు పెట్టి రైతుల ఇబ్బందులను, సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతో సిఎం చంద్రబాబు రెవెన్యూ అధికారులను గ్రామాలకు పంపారని అన్నారు. అనంతరం డిప్యూటీ తహశీల్దారు కిరణ్ మాట్లాడుతూ త్వర లోనే రైతులు పిర్యాదు చేసిన రైతుల నుంచి అర్జీలను స్వీకరించి సమస్యలకు పరిష్కారం చూపుతామని చెప్పారు. అలాగే రెవెన్యూ సిబ్బందికి రైతులు కూడ సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ రాములు నాయక్, విఆర్ఓ కోటేశ్వరరావు, సచివాలయం సర్వేయర్ వేంకటేశ్వర్లు నాయక్, టీడీపీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎస్టీల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తొలి ప్రాధాన్యం



అద్దంకి, మేజర్‌న్యూస్: ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తొలిప్రాధాన్యం ఇస్తున్నట్లు తహసీల్దార్ జీ శ్రీచరణ్ అన్నారు. మండలం లోని నాగులపాడు, వెంకటాపురం గ్రామాల్లో శనివారం జరిగిన రెవిన్యూ సదస్సులకు ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రెండుగ్రామాల్లోని ఎస్టీ కాలనీల్లో తొలుత పర్యటించారు. స్థానికంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నాగులపాడులో రెండుకుటుంబాల వారు ఇంటి నివేశన స్థలం లేక చెరువుకట్టపై నివాసముంటున్నట్లు అధికారుల దృష్టికి తెచ్చారు. అలాగే ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు లేవన్న విషయాన్ని అధికారులకు వెలిబుచ్చారు. వీటిని పరిశీలించిన తహసిల్దార్ సంక్రాంతి నాటికీ అన్ని సమస్యలు పరిష్కరిస్తామని బదులిచ్చారు. ఇంకేమైనా- సమస్యలుంటే వెంటనే స్థానిక వీఆర్వో దృష్టికి తీసుకు రావాలన్నారు. నాగులపాడు, వెంకటాపురం గ్రామాల్లో జరిగిన రెవిన్యూ సదస్సుల్లో మొత్తం ఏడు అర్జీలు దాఖలయ్యాయి. ఇందులో సవరణలకు 2. సర్వేకు 5 దాఖలయ్యాయి. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ కార్యనిర్వహణాధికారి శైలేంద్రకుమార్, ఆర్ఎస్ఐ శంకర్(రామారావు),సర్వేయర్ శ్రీలక్ష్మి రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# గుమ్మలంపాడు తెలుగు బాప్టిస్ట్ చర్చి 16వ వార్షికోత్సవం



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని గుమ్మలంపాడు ఎస్సీ కాలనీలోని తెలుగు బాప్టిస్ట్ చర్చి 16వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. చర్చి 16వ వార్షికోత్సవం శనివారం కాపరి రెవరెండ్ ఆర్.జోసెఫ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్సీ, ఎస్టీ బీసీల ఆఫీసర్ కాకి శ్రీనివాసులు మాట్లాడుతూ ఏసుక్రీస్తు చూపించిన ప్రేమ, దయాగుణం, కలిగి ఉండాలన్నారు. యేసు పుట్టుక, క్రిస్మస్ మరణం, గుడ్ ఫ్రైడే, యేసు క్రీస్తు పునరుద్ధరణ తదితర అంశాలను వివరించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికి తినిపించారు.

# నల్ల బ్యాడ్జీలతో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది నిరసన



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు కార్యాలయ సిబ్బంది అన్నమయ్య జిల్లా గాలివీడు ఎంపీడీవో జవహర్ బాబుపై వైసీపీ నేత సుదర్శన్ రెడ్డి నిన్న స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోనే దాడి చేసిన సంఘటన జరిగింది. అందుకు నిరసనగా మండల పరిషత్ కార్యాలయంలో కార్యాలయ సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో వుయ్ వాంట్ జస్టిస్ అంటూ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా విస్తరణ అధికారి బుర్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ మండల పరిషత్ కార్యాలయంలోకి చొరబడి దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ కోటిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, ఉపాధి సిబ్బంది, పెద్దయ్య, టెక్నికల్ అసిస్టెంట్లు, జి.రంగారెడ్డి, కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జనార్ధనస్వామి ఆలయంలో ధనుర్మాస పూజలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం అగ్రహారంలోని శ్రీ జనార్ధనస్వామి దేవాలయంలో ధనుర్మాస పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు.స్థాపన,నిత్యపూజ,ఆండాళ్ తయారీ గోష్ఠి వారిచే విష్ణు సహస్రనామ పారాయణం, తిరుప్పావై, హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంను బృందావనం శ్రీనుబాబు పర్యవేక్షించారు

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన బొల్లా



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని లక్ష్మీ నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్ సమకూర్చిన స్టడీ మెటీరియల్‌ను టిడిపి యువ నాయకులు లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు పంపిణీ చేశారు. పదవ తరగతి పరీక్ష ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ ఇసాక్, స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్, పట్టణ ఒకటవ ప్రాదేశిక మాజీ ఎంపీటీసీ సభ్యులు యర్రి కోటిరెడ్డి, వెల్ఫేర్ అసిస్టెంట్ ఏలియా, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రెడ్డి సంక్షేమ సేవా సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



మార్కాపురం, మేజర్‌న్యూస్: రెడ్డి సంక్షేమ సేవా సంఘం మార్కాపురం ఆధ్వర్యంలో 2025 సంవత్సరం నూతన క్యాలెండర్‌ను రెడ్డి సంక్షేమ సేవా సంఘం మార్కాపురం నియోజకవర్గ కన్వీనర్ అయినటువంటి గుంటక సుబ్బారెడ్డి చేతుల మీదుగా కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోగిరెడ్డి వెంకట నారాయణ రెడ్డి, గోరంట్ల చిన్న వెంకటరెడ్డి, కుందూరు రమణారెడ్డి, తిరుమలరెడ్డి రామిరెడ్డి, గుంటక భాస్కర్ రెడ్డి, చిట్టిరెడ్డి నరసింహారెడ్డి, వెన్న వెంకట్ రెడ్డి, చదలవాడ రామ్ రెడ్డి, కందుల బలరాం రెడ్డి, కందుల లక్ష్మిరెడ్డి, సాదుల యోగి రెడ్డి, రమణారెడ్డి, డివిఆర్ కొమ్మిరెడ్డి రామకృష్ణారెడ్డి, రమణారెడ్డి, రెడ్డి సంఘం సభ్యులు, సోదరులు పాల్గొన్నారు.

## శనీశ్వర ఆలయంలో శనిత్రయోదశి వేడుకలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నర్సింగ్ హెూల్ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ రామలింగ రూప శనీశ్వరులు ఆలయంలో శనివారం ఆలయ ప్రధాన అర్చకులు రామయ్య ఆధ్వర్యంలో శని త్రయోదశి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ప్రకాశం జిల్లాతో పాటు పక్క జిల్లాలకు కూడా భక్తులు అధిక సంఖ్యలో చేరుకున్నారు. తొలుత దంపతులచే హెూమాలు అభిషేకాలు, తిల తైలాభిషేకాలు నవగ్రహల చుట్టూ ప్రదక్షణ అనంతరం శ్రీ గంగా పార్వతి దేవిని అమ్మవారి ఆశీస్సులు ఈ వేడుకల్లో నిర్వహించి నట్టు అర్చకులు తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయినికి ఘన సన్మానం




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కంభంపాడు ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తున్న ఏ.సంజీవరాణిని బీసీపై రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయినిగా అవార్డు అందుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని శనివారం స్థానిక మండలకేంద్రమైన సిఎస్ పురం పట్టణంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ మండలశాఖ తరపున ఉత్తమ ఉపాధ్యాయిని సంజీవరాణి తిరుపతిరెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏపిటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విధులపట్ల అంకితభావంతో పనిచేస్తూ భాధ్యతగా విద్యాభివృద్ధికి కృషి చేస్తే సమాజంలో మంచి గుర్తింపు వస్తున్నట్లు అందుకు ఉత్తమ ఉపాధ్యాయురాలు సంజీవరాణి నిదర్శనమని తెలిపి ఏపిటీఎఫ్ తరపున ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఏపిటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతు బాధలు తీర్చేందుకే రైతు సదస్సు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని లింగంగుంట్ల గ్రామంలో శనివారం రెవెన్యూ సదస్సు మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ రైతు సమస్యలను పరిష్కరించేందుకే రెవిన్యూ సదస్సులను కూటమి ప్రభుత్వం ప్రారంభించిందని ప్రతి ఒక్క రైతు ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. లింగంగుట్ల గ్రామంలో మొత్తం వచ్చిన అర్జీలు 36 ఆన్లైన్ కొరకు-24ఇతరుల పేరు తొలగించుటకు-3, వ్యవసాయ భూమి కొరకు-4, దారి సమస్య గురించి 2 వచ్చాయి. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ కాకర్ల రమణయ్య, గ్రామ రెవిన్యూ అధికారి బెంజిమెన్, గ్రామ సర్వే అధికారి పులి బ్రహ్మయ్య, దేవాదాయ శాఖ ఈఓ శంకర్, సర్పంచ్, ఎంపీటీసీ బెంజిమెన్, బూచి రామకోటి రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చిన్నపులివర్రులో రీసర్వే ర్యాలీ

కొల్లూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రీ సర్వేను తిరిగి ప్రారంభించాలని కీలక నిర్ణయం తీసుకున్నది అందులో భాగంగా డైరెక్టర్ ఆఫ్ సర్వే మంగళగిరి వారి ఆదేశాలు మేరకు ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేశారు ఇందులో భాగంగా కొల్లూరు మండల పరిధిలోని గురివింద పల్లి గ్రామం ఎంపిక కాబడినది రీ సర్వే ప్రాముఖ్యతను గురించి వివరించారు.

## షెడ్యూల్డు కులముల వర్గీకరణ పై విచారణ

బాపట్ల, మేజర్‌న్యూస్: షెడ్యూల్డు కులముల వర్గీకరణపై విచారణ నిమిత్తము ఈ నెల 30 వ తేదిన ఉ. 10.00 గం. గుంటూరు కలెక్టరేట్, డి ఆర్ సి మీటింగ్ హాలు నందు ఏకసభ్య కమిషన్ రాజీవ్ రంజాన్ మిశ్రా వారి ఆధ్వర్యంలో జరుగు షెడ్యూల్డు కులముల వర్గీకరణ పై అభ్యంతరాలు స్వీకరిస్తారని జిల్లా కలెక్టరు జె. వెంకట మురళి శనివారము ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాల పునర్విభజన జరిగినప్పటికీ ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని వ్యక్తుల, ప్రజలు, ఉద్యోగులు, వివిధ కుల సంఘాల నాయకుల నుంచి అభిప్రాయాలు, వినతులను కమిషన్ స్వీకరిస్తారని వివరించారు. కమిషన్ కు నేరుగా సమర్పించలేని వారు గిరిజన సంక్షేమ శాఖ ప్రధాన కార్యాలయం మొదటి అంతస్తు, కోనేరు లక్ష్మయ్య వీధి, మొగల్రాజపురం, విజయవాడ-520 010, ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ చిరునామాలో ఇవ్వవచ్చని తెలిపారు. కార్యాలయ ఉదయం 10 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పని చేస్తుందని, వ్యక్తిగతంగా లేదా తిరుగు రసీదుతో కూడిన రిజిస్టర్ పోస్టుల ద్వారా పంపవచ్చని సూచించారు.

# అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పనిచేయాలి

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తాళ్లూరులో మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశం మందిరంలో మండల సర్వసభ్య సమావేశం మండలం ప్రజా పరిషత్ అధ్యక్షులు తాటికొండ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో సర్పంచులు ఎంపీటీసీలతో సమావేశాలు నిర్వహించి ప్రజల సమస్యలను పూర్తి చేయాలని అధికారులు ప్రజాప్రతినిధులు కలిసి పనిచేసే ప్రభుత్వానికి మంచి పేరు వచ్చే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన అన్నారు. మండలంలో ముఖ్యంగా రెవెన్యూ సమస్యలు అధికంగా ఉన్నాయని జడ్పిటిసి సభ్యులు మారం వెంకటరెడ్డి అధికారులును అడిగారు మండల సర్వసభ్య సమావేశంలో తాసిల్దార్ లేకపోవడంతో




ప్రజాప్రతినిధులు అసహనం వ్యక్తం చేశారు. రెవెన్యూ సమస్యలపై తాసిల్దార్ పట్టినట్లు వ్యవహరిస్తూ కనీసం ప్రజాప్రతినిధుల సర్వసభ్య సమావేశానికి రాకపోవడం సమస్యలు పరిష్కారం చేయలేకపోవడం తాసిల్దార్ పనితీరుకి నిదర్శనమని ఆయన అన్నారు. వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో విద్యుత్ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించి ట్రాన్సఫార్లు లేని చోట వెంటనే ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను కోరారు. బి.కే.పాడు సర్పంచ్ మందా శాంసన్ గ్రామంలో ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు సరిగా పనిచేయకపోవడం వలన ఒక ఇంట్లో అంతులేని వ్యాధితో బాధపడుతున్న వారిని కూడా గుర్తించలేనంత స్థితిలో అక్కడ ఏఎన్ఎంలు ఉన్నారని దీనిమీద వైద్య శాఖ అధికారుల దృష్టిసారించి వారికి న్యాయం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో కే.సుందర రామయ్య, డిప్యూటీ తాసిల్దార్ ఇమ్మానియేల్ రాజు ఎంఈఓ జి.సుబ్బయ్య, సుధాకర్, ఏవో ప్రసాదరావు, డాక్టర్ మౌనిక, ఖాదర్, మస్తాన్ బి, ఎ.పి.ఓ మురళి, డాక్టర్ ప్రతాప్ రెడ్డి, ఏఈ శ్రీనివాసరావు, గ్రామ రెవెన్యూ కార్యదర్శులు, గ్రామ కార్యదర్శులు, సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## రిలయన్స్ ఫౌండేషన్, సార్డ్స్ రైతు సంబరాలు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మహమ్మదాపురం గ్రామంలో ధీరూభాయ్ అంబానీ పుట్టిన రోజు సందర్భంగా రిలయన్స్ ఫౌండేషన్, సార్డ్స్ వారి సహకారంతో నిర్మించిన చెక్ డ్యామ్ వద్ద మహమ్మదాపురం గ్రామంలోని రైతు సంబరాలు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గ్రామస్తులు మాట్లాడుతూ రిలయన్స్ ఫౌండేషన్ మరియు షార్ట్స్ సంస్థ వారు మా గ్రామంలో నిర్మించడం వలన దగ్గర్లో ఉన్నటువంటి 26 బోరుబావులకు నీరు సమృద్ధిగా అందుతుందని గ్రామంలోని త్రాగునీటి బోర్లకు సమృద్ధిగా నీరు అంటుందని అంతేకాకుండా పశువులకు గొర్రెలు మేకలకు త్రాగునీరు వేసవికాలంలో కూడా అందుతుందని సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. మా గ్రామంలో త్రాగునీటి సమస్యను తీర్చడం కోసం మంచి నీటి ట్యాంక్ నిర్మాణం, పైపులైన్ నిర్మాణం చేయడం వలన 30 కుటుంబాల వారికి త్రాగు నీరు సమృద్ధిగా అందుతుందని పాడి రైతులకు బహువార్షిక పశుగ్రాస విత్తనాలు, పశువులకు వైద్య శిబిరం రైతులకు పాలంబడి ఈ కార్యక్రమంలో సర్పంచ్



పల్లెలు శ్రీనివాస రెడ్డి, రత్న పంచాయతీ పి.యస్. రాజు వెంకటేశ్వర్ రెడ్డి చిన్నపరెడ్డి మద్ది తిరుపతయ్య సాంబిరెడ్డి, రమణారెడ్డి, చీమలమర్రి శ్రీనివాసరెడ్డి, పల్లపోలు వెంకటేశ్వర్ రెడ్డి, సీతయ్య, తోటకూర వెంకటయ్య, గ్రామస్తులందరూ పాల్గొన్నారు.

## ఇసుక తవ్వకాలను ఆపాలంటూ సర్పంచ్ ఆవేదన

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చింతలపాలెం గ్రామంలో రైతుల సాగుచేసిన పొలాల్లో కొంత మంది ఇసుక అక్రమంగా తవకాలు ఏర్పాటు చేసేదానికి సన్నధాలు చేస్తున్నారని గ్రామ సర్పంచ్ వేల్పుల హరిబాబు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే కొంతమంది పోరంబోకు పొలాల్లో ఇసుక అక్రమంగా తరలించేందుకు యంత్రం ద్వారా తెచ్చుకుని తద్వారా పక్కనే ఉన్న పంట పొలాలకు బోర్లు వాటితోపాటు వాటర్ స్కీమ్ ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని ఆ గ్రామ సర్పంచ్ వేల్పుల హరిబాబు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి అడ్డు



కట్టు వేసి ఇసుక తవ్వకాలను ఆపాలంటూ ఆయన ఆవేదనతో వ్యక్తం చేశారు. శనివారం సాయంత్రం రామనా థపురం గ్రామం ప్రజలు అడ్డుపడి వాటర్ స్కీం పైపులు ఉన్నాయని ఇక్కడ ఇసుక తవ్వకాలు నిరుపేయాలంటూ అడ్డుపడ్డారు.


## మద్యం బాటిళ్లు స్వాధీనం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని బొమ్మలపురం గ్రామంలో శనివారం అనధికారికంగా ఒక వ్యక్తి కంచర్ల చెన్నకేశవులు మద్యం విక్రయిస్తుండగా ఎస్సై వి.మహేష్ వారి సిబ్బంది దాడి చేశారు. 480 మద్యం బాటిళ్ళు, 12 బీర్లు స్వాధీనం చేసుకుని పట్టుకుని కేసు నమోదు చేసి మార్కాపురం కోర్టులో హాజరుపరిచి జైలుకు పంపించడం జరిగిందన్నారు. ఈ మేరకు ఎస్సై వి.మహేష్ మాట్లాడుతూ మండలంలో ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహించిన బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన కఠిన చర్యలు తప్పు అని ఆయన హెచ్చరించారు. ఎస్సై వెంట వారి సిబ్బంది రైటర్ మోహన్, శ్రీను, వెంకటనారాయణ పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్ యాజమాన్యంతో మున్సిపల్ కమిషనర్ సమావేశం

బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: బాపట్ల పట్టణంలో ఉన్నటువంటి వాటర్ ప్లాంట్స్ యజమానులతో సమావేశం నిర్వహించిన మున్సిపల్ కమిషనర్. వాటర్ ప్లాంట్లకు ఏమేమి పర్మిషన్లు ఉన్నాయి అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీరు తప్పకుండా మున్సిపల్ ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని,మూడు నెలలకు ఒకసారి గ్రౌండ్ వాటర్ మారుతుంది కాబట్టి వాటర్ టెస్ట్ చేయించుకుని నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ప్లాంట్ పరిసర ప్రాంతాలు మరియు ప్లాంట్ లో ఉన్నటువంటి వాటర్ క్యాన్లు శుభ్రంగా ఉంచుకోవాలని,ప్రతి ప్లాంట్ వారు కూడా వాటర్ ప్లాంట్ మెయింటెనెన్స్ కు సంబంధించి ఒక



రికార్డు మెయింటెన్ చేయాలని,రెండు మూడు రోజుల్లో మీ ప్లాంట్లన్నీ కూడా తనిఖీ చేయడం జరుగుతుందని కమిషనర్ అన్నారు. పలు సూచనలు సలహాలు కమిషనర్ వాటర్ ప్లాంట్ యజమానులకు సూచించడం జరిగింది.

# రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సర్వసభ్య సమావేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సర్వసభ్య సమావేశం శనివారం ఉదయం 10 గంటలకు ప్రకాశం జిల్లా ప్రభుత్వ పెన్షనర్ల సంఘం సర్వసభ్య సమావేశం ఒంగోలులోని ఎ.పి.ఎన్.జి.ఓ హోరీమ్ మీటింగ్ హాల్ నందు జరిగినది. మొదట విశిష్ట అతిథి ప్రకాశంజిల్లా ఖజానా శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎ.జగన్నాధరావు జాతీయ జెండాను ఎగురవేశారు. తరువాత రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం అధ్యక్షులు డి.వెంకటేశ్వర్లు, రాష్ట్ర సంఘం జెండాను ఎగురవేశారు. తదుపరి జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల సుబ్బారావు ముఖ్య అతిథులను, గౌరవ అతిథులను వేదిక మీదకి ఆహ్వానించారు. మొదట ఎ.జన్నాధరావు డి.టి.ఓ, రాష్ట్ర సంఘం అధ్యక్షులు డి.వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ప్రభుదాస్, జిల్లా సంఘం అధ్యక్ష కార్యదర్శులు బి.అంకిరెడ్డి, కంచర్ల సుబ్బారావు రాష్ట్ర సెక్రెటరీ కె.రామారావు తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి డి.ఎస్.నకరా చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. రాష్ట్ర సంఘం అధ్యక్షులకు జిల్లాలోని వివిధ యూనిట్ల అధ్యక్షులను పరిచయం చేశారు. సభాధ్యక్షులు బి.అంకిరెడ్డి అధ్యక్షుని తొలిపలుకులులో గత ప్రభుత్వం తగ్గించిన అడిషనల్ క్వాంటమ్ తిరిగి పెంచాలన్నారు. తదుపరి డా.కంచర్ల సుబ్బారావు కార్యదర్శి నివేదికను సమర్పించారు. కోశాధికారి జి.రామకోటేశ్వరావు జమా ఖర్చుల నివేదికను సమర్పించి, సభ్యుల ఆమోదం పొందారు. ముఖ్యఅతిథిగా డి.వెంకటేశ్వర్లు రాష్ట్ర సంఘం అధ్యక్షులు, ఆల్ ఇండియా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల ఫెడరేషన్ సెక్రటరీ మాట్లాడుతూ గత ప్రభుత్వం తగ్గించిన ఆడిషనల్ క్వాంటమ్‌ను తిరిగి పూర్వ స్థితికి తీసుకురావాలని కోరారు. 2018 జులై నుండి ఇవ్వవలసిన డి.ఆర్ అరియర్సన్న, 11వ పే రివిజన్ అరియర్సు వీలైనంత త్వరగా ఇవ్వాలని కోరారు. అట్లాగే 12వ పీఆర్సీ ను నియమించి ఐఆర్ ప్రకటించాలని కోరారు. రాష్ట్ర సెక్రెటరీ జనరల్ మాట్లాడుతూ 80, 90 ఏండ్ల పెన్షనర్లు బతికుండగానే వారి అరియర్సు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెన్షనర్లు వయో వృద్ధులు కావున వారికి హెల్త్ కార్డుల ద్వారా క్యాష్ లెస్ ట్రీట్మెంట్ అన్ని హాస్పిటల్స్‌లో జరిగేట్లు ప్రభుత్వం చూడాలన్నారు. రాష్ట్ర సంఘం సెక్రటరీ కొప్పోలు రామారావు మాట్లాడుతూ, ప్రభుత్వం మన డిమాండ్లను త్వరగా తీర్చకపోతే, మనం పోరాటానికి సిద్ధపడాలన్నారు. జిల్లా డి.టి.ఓ ఎ.జగన్నాధం మాట్లాడుతూ పెన్షనర్లు సమస్యలపై ఎప్పుడైనా కలవవచ్చు లేదా వారి సంఘనాయకుల ద్వారా నైనా సమస్యలను తెలియజేయాలన్నారు. ప్రభుత్వం త్వరలో పెన్షనర్లు, ఉద్యోగులకు రావలసిన బకాయిలను ఇచ్చి, పెండింగ్ డి.ఎలను కూడా ఇవ్వాలన్నారు. భోజనానంతరం 75 సంవత్సరాలు నిండిన పెన్షనర్లుకు 30 మందికి శాలువా, దండ, మెమెంటోతో సత్కరించటం జరిగింది. చివరిగా అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎమ్. రామకృష్ణ వందన సమర్పణతో సభ ముగిసింది. జిల్లా అధ్యక్షులు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.అంకిరెడ్డి, డా.కంచర్ల సుబ్బారావు పాల్గొన్నారు.

# డ్రోన్ కెమెరాలతో నేరాలు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట : ఎస్పీ





## జిల్లా పోలీసులకు హై-టెక్ డ్రోనులు, బ్రీత్ అనలైజర్లు బహుకరణ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : డ్రోన్ కెమెరాలతో నేరాలు నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్టవేయగలమని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అన్నారు. ఒంగోలు తాలూకా, సింగరాయకొండ, టంగుటూరు పీఎస్ పరిధిలో లా అండ్ ఆర్డర్ కాపాడుట, నేరాలు, ట్రాఫిక్ నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా, విపత్తు నిర్వహణ, ఇతర పోలీసింగ్ అవసరాల కొరకు ఎస్ కొండ మండల తెలుగు రైతు ప్రెసిడెంట్ భైరపునేని మోహనరావు, బివిఎస్ ఎక్సపోర్ట్స్ ప్రై. లిమిటెడ్ కంపెనీ ఎండి బెల్లం జయంత్ బాబు, సరస్వతీ విద్యాసంస్థల చైర్మన్ ఏ.వి రమణారెడ్డి శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్‌కు కి 3 అడ్వాన్స్డ్ టెక్నాలజీతో కూడిన 3 డ్రోనులను అందజేశారు. అలాగే మద్యం తాగి వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గురై చాలా మంది ప్రమాదాలకు గురవుతున్నారనే ఆవేదనతో కంభం, అర్ధవీడు, బేస్తవారిపేట మండలాలకు చెందిన లారీ అసోసియేషన్ సభ్యులు గోపాల్‌రెడ్డి, ఎన్.శ్రీనివాసులు శనివారం రెండు బ్రీత్ అనలైజర్లు ఎస్పీ చేతుల మీదగా కంభం సర్కిల్ పోలీసులకు అందజే శారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ డ్రోన్స్ ద్వారా లా, ఆర్డర్, నేర నియంత్రణ, రద్దీగా ఉండే జంక్షన్లు పర్యవేక్షించడం ద్వారా ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడకుండా ట్రాఫిక్ నిర్వహణకు, ముఖ్యమైన కేసుల్లో క్రైమ్ సీన్ మానిటరింగ్ ద్వారా నేర దృశ్యాలు సాక్ష్యాల సేకరణకు, పలు బందో బస్తులు, బహిరంగ సభలు, జాతరలు, ఊరే గింపు సమయంలో జన సమూహాన్ని పర్య వేక్షించడం ద్వారా క్రౌడ్ మేనేజ్మెంట్ ద్వారా అవాంఛనీయ సంఘటనలు నిలువరించుట, క్లౌడ్ పెట్రోలింగ్ ద్వారా సెన్సిటివ్, హాట్స్పాట్ ప్రాంతాల్లో గస్తీ నిర్వహించుటకు, వరదలు, భూకంపాలు వంటి విపత్తు సమయంలో రెస్క్యూ, సహాయక చర్యలు, సెర్చ్ ఆపరేషన్స్ చేపట్టుటకు, తప్పిపోయిన వ్యక్తులు, అనుమానితులను గుర్తించడం వంటి టార్గెట్ ట్రాకింగ్ కు, తీర ప్రాంత గస్తీకి, హైవేలపై బైక్ రేసులు అరికట్టుట, ఈవ్ టీజింగ్ సర్వేలన్స్, డ్రగ్స్ విక్రయం/సేవించడం, మారుమూల ప్రాంతాల్లో నాటుసారా తయారీ, పేకాట స్థావరాలు, బహిరంగ/పబ్లిక్ ప్రదేశాల్లో మద్యపానం వంటి చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలపై రియల్ టైం నిఘా ఉంచి వాటిని నియంత్రించడంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఒంగోలు సబ్ డివిజన్ డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, మార్కాపురం డిఎస్పీ నాగరాజు, సింగరాయకొండ హాజరత్తయ్య, ఒంగోలు తాలూకా సిఐ అజయ్ కుమార్, టంగుటూరు ఎస్సై నాగమలేశ్వరావు, సింగరాయకొండ ఎస్సై మహేంద్ర పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదు పూర్తి చేయాలి

## కార్యకర్తలకు మంత్రి స్వామి సూచన



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: టిడిపి ప్రభుత్వం అధికారం వచ్చిన తర్వాత మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సభ్యత నమోదు కార్యక్రమం పూర్తిచేయాలని రాష్ట్ర సాంఘిక శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు శనివారం మండల పరిధిలోని నందనవనం గ్రామంలో రెవెన్యూ సదస్సులో పాల్గొన్న మంత్రి కార్యకర్తల ఉద్దేశం మాట్లాడుతూ ఈ గ్రామంలో ఎన్ని సభ్యత నమోదు కార్యక్రమాలు పూర్తి చేశారు మిగిలిన ఎన్ని రోజులు పూర్తి చేస్తారో అని ఆ గ్రామ టిడిపి యువ నాయకుడు ప్రవీణ్‌ని అడిగి తెలుసుకున్నారు రెండు రోజుల్లో ఈ నమోదు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. అలాగే మండలంలో ఇంకా ఎన్ని పెండింగ్లో ఉన్నాయో వాటిని వేగవంతంగా చేయుటకు మండల టిడిపి కన్వీనర్ పోకూరి రవీంద్ర బాబుకు మంత్రి చెప్పారు ఈ సభ్యత కార్యక్రమం భవిష్యత్తులో ఉపయోగపడుతుందని కావున వీటిపై నిర్లక్ష్యం వహించకుండా వేగవంతం చేయుటకు కార్యకర్త సహకరించాలన్నారు

# జగన్ పాలనలో విద్యుత్ రంగం సర్వనాశనం : ఖుద్దుష్





పొదిలి, మేజర్‌న్యూస్: పట్టణంలో పట్టణ అధ్యక్షులు ముల్ల ఖుద్దుష్ ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్ అవినీతి వల్లే 1,29 వేల కోట్ల అప్పు డిస్కమ్‌లపై పడిందని వైసిపి ప్రభుత్వంలో 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచారని 10వసారి విద్యుత్ చార్జీలు పెంచుటకు జగన్ ప్రభుత్వ హయాంలో డిస్కములకు పెంచాలని జీవో జారీ చేశారని దాని ఫలితమే ఇప్పుడు విద్యుత్ డిస్కౌంట్లు చార్జీలు పెంచాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రచార కార్యదర్శి కాటూరు శీను బొడ్డు సుబ్బయ్య షేక్ జిలాని షేక్ అల్లా బకాష్టిడిపి నాయకులు పాల్గొన్నారు

# 8న గొట్టిపాటి, నారపుశెట్టి మెగా క్రికెట్ టోర్నమెంట్

దర్శి, మేజర్‌న్యూస్: సంక్రాంతి పండుగ సందర్భంగా దర్శి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గొట్టిపాటి, నారపుశెట్టి మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను జనవరి 8వ తేదిన నిర్వహిస్తున్నట్లు ఐటీడీపి మండల అధ్యక్షులు, 3వ వార్డు కౌన్సిలర్ పత్తి పాటి అంజి నాయుడు, ఇత్తడి దినకర్ తెలిపారు. హై స్కూల్ గ్రౌండ్‌లో ఈ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి బహుమతి 1,15,116 రూపాయలను దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్ సాగర్ స్పాన్సర్ చేసారని, రెండొవ బహుమతి రూ.65వేలును మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, మూడోవ బహుమతి రూ.45వేలును 19వ వార్డు కౌన్సిలర్ దారం సుబ్బారావు, నల్గొవ బహుమతి 25000రూపాయలు ని పాపి రెడ్డి పాలెం టిడిపి నాయకులు మార్తల యల్లమంద రెడ్డి స్పాన్సర్ చేసారని తెలిపారు. ఈ పోటీలను దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ప్రారంభిస్తారని తెలిపారు. పోటీలో పాల్గొనే టీంలు జనవరి 6 లోగ ఎంట్రీ పీజు రూ.2వేలు రూపాయలు చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు 9182313364, 8374887378 నెంబర్ లను సంప్రదించాలని కోరారు.

# సీసాలో నూలు అల్లికతో మంచం ఆవిష్కరణ



## అభినందించిన విశ్వకర్మ సేవా ట్రస్ట్ సభ్యులు



పంగులూరు,మేజర్‌న్యూస్: పంగులూరు మండలం బూదవాడ గ్రామానికి చెందిన దారుశిల్పి కళాకారులు వంగవోలు నాగేశ్వరరావు అద్భుతమైన కళను ప్రదర్శించి అందరి మన్ననలు పొందారు. ఒక గాజు సీసాలో మంచాన్ని అమర్చి ఆ మంచానికి నూలు అల్లిక కూడా చేశారు. చిన్న గాజు సీసాలో అంతటి ప్రతిభ కనబరిచి అందరినీ ఆశ్చర్యపరిచారు. వారి పనితనాన్ని శ్రీ విశ్వకర్మ సేవా ట్రస్ట్ వారు స్వయంగా తిలకించి వారి కళను ప్రోత్సహిస్తూ వారిని ఘనంగా సత్కరించారు. శ్రీ విశ్వకర్మ అవార్డు గ్రహీత సిద్ధి వెంకట సుబ్బారావు వారికి రైస్ ప్యాకెట్, నిత్యావసరాలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు టి రామకృష్ణట్రస్ట్ ప్రధాన కార్యదర్శి నాగేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

# సూర్య న్యూఇయర్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎరిక్షన్‌బాబు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మార్కాపురంలోని తన నివాస గృహంలో ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబుతో పెద్ద దోర్నాల సూర్య రిపోర్టర్ కందుల కాశిరెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు చిన్నవెంకటేశ్వర్లు, హర్షద్, బాషా, తాతిరెడ్డి సుబ్బారెడ్డి, దొడ్డ శేషాద్రి, మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరు ఎరిక్షన్ బాబు లాంచనంగా సూర్య పేపర్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిక్కచ్చిగా వార్తలు రాస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న సూర్య దినపత్రిక. ప్రతి అక్షరం ప్రజల పక్షం నివాదంతో సూర్య దినపత్రిక విజయవంతముగా ప్రజల సమస్యల కోసం నిత్యం తపిస్తూ ప్రజాపక్షంగా స్వార్థ రాజకీయాలకు అతీతంగా పనిచేస్తున్న సూర్యపత్రిక అంచలంచెలుగా ఎదగాలి అని ఎరిక్షన్ బాబు అన్నారు. కార్యక్రమంలో పెద్దదోర్నాల మండల తెలుగుదేశంపార్టీ నాయకులు దొడ్డ శేషాద్రి, చిన్న వెంకటేశ్వర్లు (చంటి), తాతి రెడ్డి సుబ్బారెడ్డి, షేక్ బాషా, షేక్ హర్షద్, రిపోర్టర్లు, దగ్గుల శివ కృష్ణారెడ్డి, డోలు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవోపై దాడి చేసిన వారిపై చర్య తీసుకోవాలి

చీరాల, మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా, గాలివీడు మండలం ఎంపీడీవో జవహర్ బాబుపై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో పి.శివ సుబ్రహ్మణ్యం తెలిపారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద కార్యాలయ సిబ్బంది దాడి పట్ల నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ కార్యాలయంలో చొరబడి ఒక అధికారిపై దాడి చేయడం హేయమైన చర్య అని తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో లిచీరాలలి మండల కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడ్ని సన్మానించిన గుంటూరు ఆర్జేడి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పొదిలికొండ పల్లిలో హిందీ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న డాక్టర్ మొర్రి పిచ్చయ్యకు ఇటీవల రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును రాష్ట్ర ముఖ్య మంత్రి ప్రదానం చేశారు. శనివారం పొదిలి ప్రభుత్వ పాఠశాలలో నిర్వహస్తున్న పాఠశాల యాజమాన్య కమిటీ సమావేశాలను పర్యవేక్షించడానికి వచ్చిన గుంటూరు విద్యాశాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ లింగేశ్వరరెడ్డి రాష్ట్రఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ మొర్రి పిచ్చయ్యను అభినం దించి దుశ్శాలువతో సన్మానించారు. ఆర్జేడి మాట్లాడుతూ పిచ్చయ్య అత్యాధుక బోధనా పద్ధతులను ఉపయోగిస్తూ విద్యాబోధన చేయడమేకాక పాఠశాల విద్యార్థులకు తన వార్షిక వేతనంలో 20శాతం డబ్బులను ఖర్చు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు విద్యాశాఖ అధికారి కిరణ్‌కుమార్, మార్కాపురం ఉపవిద్యాశాఖాధికారి జాన్ శ్యాముల్, ఒంగోలు విద్యాశాఖ అధికారి చంద్ర మౌళీశ్వరరావు, రాచర్ల మండల విద్యాశాఖ అధికారులు గిరిధర్‌శర్మ, శివ కోటేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు వెంకట్రావు, ఖాన్, మీరావలి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొని అవార్డు గ్రహీత డాక్టర్ మొర్రి పిచ్చయ్యకు అభినందనలు తెలిపారు.

## ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం



కర్లపాలెం, మేజర్ న్యూస్.వంద ఏళ్ళుగా ప్రజా సమస్యలపై సీపీఐ పార్టీ పోరాటాలు చేస్తూనే ఉందని సీపీఐ పార్టీ బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు శింగరకొండ అన్నారు.పార్టీ జెండాను ఆవిష్కరించారు. కర్లపాలెం ఐలాండ్ సెంటర్ లో సీపీఐ పార్టీ శత జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శింగరకొండ, సీపీఐ పార్టీ సీనియర్ నాయకులు జెల్లి భాగ్యశ్రీధర్ ,ఏఐటీయూసీ నాయకులు సన్నమూడి శ్రీనివాసరావు, సీపీఐ పార్టీ మండల అధ్యక్షులు షేక్ షబ్బీర్, షేక్ జిలాని తదితరులు పాల్గొన్నారు

## సమస్యల పరిష్కారానికి రైతు సదస్సులు



పామూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన రెవిన్యూ సదస్సుల ద్వారా సమస్యలను పరిష్కరిస్తున్నామని తాహసిల్దార్ బి.వి.రమణారావు పేర్కొన్నారు. రెవిన్యూ సదస్సు కార్యక్రమంలో భాగంగా శనివారం పామూరు మండలంలోని వగ్గంపల్లి గ్రామ సచివాలయంలో రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ రమణారావు మాట్లాడుతూ ప్రతి గ్రామం నుంచి రైతులు తమ సమస్యలు అధి కారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకో వాలన్నారు. ఈ కార్య క్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బైరె డ్డి జయ రామిరెడ్డి, టిడిపి యువ నాయకులు యారవ శ్రీనివా సులు, సర్పంచ్ దేవనబోయిన సుబ్బ య్య, ఎంపీ టీసీ సభ్యులు రెక్కల అనిత, దేవాదాయ శాఖ ఈవో గిరిరాజు నరసింహ బాబు, బిజెపి రాష్ట్ర నాయ కులు కొండిశెట్టి రమణయ్య, వీఆర్వో బి.కుమార్, పంచా యతీ కార్యదర్శి ఇండ్ల హరినారాయణ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోపై దాడికి బ్యాడ్జీలతో నిరసన



కొమరోలు, మేజర్‌న్యూస్: గాలివీడు ఎంపీడీవోపై రాజకీయ నాయకులు దాడికి నిరసనగా శనివారం నాడు స్థానిక ఎంపీడీవో సయ్యద్ మస్తాన్వలి ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో తమ నిరసనను తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులపై దాడి చేయటం సరైన పద్ధతి కాదని అధికారులతో నిబంధనలకు అనుగుణంగా మాట్లాడుకొని పనులు జరిపించుకొని సంక్షేమాన్ని పొందటం శ్రేయస్కారంగా ఉంటుందని, అటువంటిది మండల స్థాయి అధికారిని దాడి చేయటం సబబు కాద న్నారు. కార్యక్రమంలో ఈఓఆర్డి బ్రహ్మయ్య పంచాయ తీరాజ్ ఏఈ వీరయ్య, పంచాయతీరాజ్ సిబ్బంది వెంకటేశ్వర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనాథ్ పాల్గొన్నారు.

## రీసర్వే ప్రాజెక్టు రీసర్వే ర్యాలీ




పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కోమలి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రి సర్వే ప్రాజెక్ట్ సర్వే ర్యాలీని ప్రారంభించిన మండల తహసీల్దార్ మెహర్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలోని రైతులందరూ రీసర్వేకి సహకరించాలని కోరారు. ప్రతి ఒక్కరు రీ సర్వేకి ఎటువంటి ఆటంకాలు కలగకుండా ప్రతి ఒక్కరు సహకరించాలని గ్రామ ప్రజలందరికీ అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ శ్రీనివాసరావు,రెవిన్యూ సిబ్బంది, గ్రామ సర్పంచ్ శ్యామ ల నాగిరెడ్డి రైతులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లికి బువ్వ పెట్టకుండా పిన్నికి పట్టుచీర: సిపిఐ



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ విధానం ప్రక్రియను ఖండించారు. సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు జెల్లి భాగ్యశ్రీధర్. బాపట్ల పట్టణం శృంగారపురం సిపిఐ జిల్లా కార్యాలయం నందు నిర్వహించిన పత్రిక సమావేశంలో శ్రీధర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు ఒక్క పెన్షన్ పెరుగుదల పథకం మినహా ఏమి అమలు చేయట్లేదని ఆరు నెలలు గడుస్తున్నా ఇప్పటికీ నూతన పెన్షన్ మంజూరు చెయ్యలేదని వృద్ధులు వితంతువులు సంవత్సరం నుంచి ఎదురుచూస్తూ ఉన్నారని అన్నారు. నవంబర్ నెల నుండి మరణించిన వారి భార్యలకు వితంతు పెన్షన్ ఇస్తామనడంలో ఆంతర్యం అర్థం కావట్లేదని అన్నారు. తల్లికి కూడు పెట్టకుండా పిన్నికి పండక్కి పట్టుచీర కొన్నాడు వెనకటికి ఒకడు అన్న సామెత అమలు చేస్తుందని ధ్వజమెత్తారు. వికలాంగుల పెన్షన్ లో సదరన్ సర్టిఫికెట్లకు నమోదు చేసుకొని నూతన పింఛన్లు వస్తాయని ఎదురుచూ స్తున్న విభిన్న ప్రతిభావంతులకు రెండు రోజులుగా వస్తున్న ప్రకటనలు నిరుత్సాహానికి గురి చేస్తున్నాయని ప్రభుత్వం పై అసహనం వ్యక్తం చేస్తున్నాడని తెలిపారు. అక్రమ పెన్షన్లు తొలగించడంలో ఎటువంటి అభ్యంతరం లేదని అలాగని పార్టీలు చూసి జెండాలు చూసి నిలుపుదల చేస్తే సిపిఐ పార్టీ చూస్తూ ఊరుకోదని పేదల పక్షాన పోరాడుతూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి బక్క రామకృష్ణారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రజలపై విద్యుత్ భారం జగన్ పుణ్యమే

రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రజలపై విద్యుత్ ట్రూ అప్ చార్జీల పేరుతో భారం మోపింది జగన్మోహన్ రెడ్డి అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు (జి.ఎస్) విమర్శించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడాతూ. వైయస్ జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలన రాష్ట్ర ప్రజలకు శాపంగా మారిందని అన్నారు. కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచిందని వైసీపీ శ్రేణులు ఆందోళనలు చేయటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయని చమత్కరించారు. గతంలో వైసిపి చేసిన పాపం వలన ప్రజలపై విద్యుత్ భారం పడిందన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలన కాలంలో రాష్ట్రంలో పదిసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారని గుర్తు చేశారు. చట్టాన్ని ధిక్కరించి పిపిఏఎల్ రద్దుచేసి తక్కువ ధరలో విద్యుత్తు కొనుగోలు చేయకుండా కమిషన్లకు కక్కుర్తి పడి అధిక ధరలకు విద్యుత్తును కొనుగోలు చేశారని ఆరోపించారు. విచ్చలవిడి పాలనతో విచ్చలవిడి మార్గదర్శకాలతో విద్యుత్ సంస్థలను అప్పుల వలయంలోనికి నెట్టింది మీరు కాదా అని ప్రశ్నించారు. 2014లొ టిడిపి అధికారంలో ఉన్నప్పుడు 22.5 మిలియన్ ల లోటు లో ఉన్న విద్యుత్ సంస్థలను 2019 లో మిగులుగా అప్ప చెప్పిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. 2019 నుండి అధికారం చేపట్టిన జగన్మో హన్ రెడ్డి రూ.1,29,000 వేల కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై మోపారని విమర్శించారు. అప్పులు, తప్పులు, అవినీతి కుంభకోణాలతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని మండిపడ్డారు. ఈ విలేకరుల సమావేశంలోటిడిపి నాయ కులు మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్, పట్టణ అధ్య క్షుడు జివి రామారావు, వెనిగళ్ల సుబ్రహ్మణ్యం, కొక్కిలి గడ్డ వెంకటేశ్వరరావు, అనగాని వ్యక్తిగత సహాయకులు ధర్మతేజ, జివి నాగేశ్వరరావు, రవి, సూర్య రాజు పాల్గొన్నారు.

## వ్యర్థాలను డస్ట్ బిన్‌లో వేయాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: పట్టణంలోని గృహాలు నుండి షాపుల నుండి ఉత్పత్తి అయ్యే చెత్తలను రోడ్ల మీద కానీ మురుగు కాల్వలలో కానీ వేయకుండా ఇంటింటికి వచ్చే మునిసిపల్ వర్కర్లకు ఇచ్చి స్వచ్ఛ రేపల్లె కు ప్రజలు సహకరించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు (జి.ఎస్) కోరారు.శనివారం ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించే కొత్త పుష్ కాట్స్ ను, ఈ పుష్ కాట్స్ మీద ఉండే 60 లీ. ప్లాస్టిక్ బిన్స్ ను ప్రారంభించి మునిసిపల్ వర్కర్లకు అందచేశారు.ఈ సందర్భంగా జి.ఎస్ మాట్లాడుతూ శానిటేషన్ పరంగా పట్టణాన్ని 50 మైక్రో పాకెట్స్ గా విభజించినందున ప్రతి మైక్రో ప్యాకెట్ కు ఒక కొత్త పుష్ కాట్ ను ఒక్కొక్క పుష్ కాట్ కు 4 ప్లాస్టిక్ బిన్స్ చొప్పున 50 కొత్త పుష్ కాట్స్ ను, 200 ప్లాస్టిక్ బిన్స్ ను పంపిణీ చేశామని తెలిపారు. పట్టణంలో పారిశుద్ధ్య నిర్మూలనకు రాష్ట్ర మంత్రి అనగాని సత్య ప్రసాద్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ కట్టా మంగ, మునిసిపల్ కమీషనర్ కె. సాంబశివరావు, వైస్ చైర్మన్ టి. కాశీ విశ్వ నాథ గుప్త, డి. ఇ. ఒ. మధుసూదనరావు, ఏ. ఇ. జె. జాన్ శ్యామ్యూల్, శానిటరి ఇన్స్పెక్టర్ ఏ. రామచంద్రరావు, కె. సుబ్బారావు శానిటేషన్ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి నాయకులు విద్యుత్ చార్జీల గురించి మాట్లాడడం హాస్యాస్పదం



రేపల్లె, మేజర్‌న్యూస్: వైసిపి అధికారంలో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి విద్యుత్ సంస్థలతో చేసుకున్న ఒప్పందం వలనే విద్యుత్ చార్జీలు పెరిగాయని జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ ఆరోపించారు. శనివారం జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహేష్ మాట్లాడుతూ ఆర్థిక అరాచక ఒప్పందాల వలన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ప్రజల జీవన విధానాన్ని అస్తవ్యస్తం చేశారని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ ఆరు నెలల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రాన్ని చక్కదిద్దే ప్రయత్నం చేస్తూ ఎంతో కృషి చేస్తున్నారని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షులు అన్నం సాయి ప్రసాద్, బిజెపి నాయకులు కిషోర్ బాబు, కృష్ణప్రసాద్, గుమ్మడి సాంబశివరావు, జనసేన నాయకులు పరిశా పవన్ కళ్యాణ్, దేవగిరి శంకర్, మలిశెట్టి సాయి, అల్లంశెట్టి గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

### లాయర్ కృషిబాబు మరణం
## టీడీపికి తీరనిలోటు: తిరువీధుల



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా లోని బాపట్ల మండలం నరసాయపాలెం గ్రామం టీడీపి సీనియర్ నాయకులు, ఉమ్మడి ఆంధ్రా ప్రదేశ్,ప్రముఖ న్యాయవాది కామేపల్లి కృషి బాబు మరణం తెలుగుదేశం పార్టీ కి, నరసయ్య పాలెం గ్రామానికి,తీరని లోటని ఎస్సీ, ఎస్టీ, బిసి మైనరిటి ప్రజలకు చేసిన సేవలు మరవాలేనివి,అయన లేరు అన్న వార్త చాలా బాధాకరం, మా లాంటి జూనియర్ లకు ఒక్క బ్రదర్ గా, గురువుగా సపోర్ట్ వుండే కృషి బాబు అకాల మరణం బాపట్ల జిల్లా కూడా తీరని లోటని అన్నారు తిరువీధుల శంకర్ ప్రసాద్.

## రోగులకు పండ్లు పంపిణీ



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: బాపట్ల పట్టణం శ్రీ పొట్టి శ్రీరాములు ఏరియా వైద్యశాల నందు స్థానిక భీమా వారి పాలెం నివాసి విశ్వహిందూ పరిషత్ మహిళా సత్సంగ్ సభ్యురాలు వారి కుమారుడి జన్మదినం సందర్భంగా రోగులకు పండ్లు బిస్కెట్ లు పంపిణీ చేశారు.

## భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు



రేపల్లె మేజర్ న్యూస్: భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సద స్సులు దోహదపడతాయని తహసీల్దార్ మోర్ల శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని తుమ్మల, మోళ్లగుంట పంచాయతీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో రైతుల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రతి రైతు తన భూమిని సొంత కొడుకుతో సమాన ముగా చూసుకుంటా రనే ఉద్దేశ్యముతో దీర్ఘకాలంగా అపరి ష్కృతంగా ఉన్న భూ సమస్యలు, వివా దాలు పరిష్కరిం చడమే ప్రథమ కర్తవ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల ప్రాంగణంలో వనమహోత్సవం



రేపల్లే, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచడం వల్ల మనిషి మంచి గాలిని పీల్చుకుని మంచి ఆరో గ్యం పొందుకోవచ్చుని కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ టీసీ రవిచంద్ర కుమార్ అన్నారు.శనివారం పట్టణంలో గల శ్రీ ఏ బి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాం గణంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు మొక్కలు నాటారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సి పాల్ డా. రవి చంద్ర కుమార్ మాట్లా డుతూ పచ్చదనం పరిశుభ్రత ఆవశ్యక తను వివరించి కళాశాల పరిస రాలను పరిశుభ్రంగా ఉంచటంతో పాటుగా కళా శాలలో పచ్చదనం పెంపొం దించటానికి విద్యార్థులు తమ వంతు సహకారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డా. ఎమ్ బుజ్జి బాబు, ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ డా. నర్సయ్య, ఎన్ సి సి కేర్ టేకర్ కే. బాలాగురవయ్య, ఎన్ సి సి క్యాడట్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## వైసిపి సానుభూతిపరుల పరామర్శ



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: వేమూరు నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు శనివారం వేమూరు గ్రామంలో పర్యటించారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న వైఎస్ఆర్సీపీ సానుభూతి పరులైన శ్రీరాములు కుమారుడు గోడుగు ప్రకాష్ను,మరియు సువర్ణరాజు సతీమణి మేరీ కమలను ఆయన పరామర్శించారు. పార్టీ అండగా ఉంటుం దని భరో సా ఇచ్చారు. అశోక్ బాబు తో కోగంటి లవకు మార్,దున్నా మేరిష్ బాబు, దోప్పలపూడి జ్యోతి బాబు తదితరులున్నారు.